ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఏప్రిల్ 20, 2008

కవి నిలయం
శ్రీకాకుళం

పుస్తక ప్రపంచం

హ్యాపీబర్త్‌డే

(2008 ఏప్రిల్-20 నుంచి
2008 ఏప్రిల్-26 వరకు)

పి. సాత్విక్
2సం॥ ఏప్రిల్-20
నాగలక్ష్మి-అప్పారావు
విజయనగరం

వైష్ణవి దుర్గ
ఏప్రిల్-22
క్రాంతి-వెంకటేష్
మంగళగిరి-గుంటూరు

ఎం. సుజల
10సం॥ ఏప్రిల్-23
పార్వతి-శేషగిరి
విజయనగర్-ఖమ్మం

కార్తీక్
ఏప్రిల్-21
జ్యోతి-గణేష్
పెద్దతూండ్ల-రంగారెడ్డి

ఆర్. తేజ
ఏప్రిల్
సుజాత-సైదులు
కల్వకుర్తి-మ॥నగర్

ఆర్. సూరజ్(దినేష్)
ఏప్రిల్
సుజాత-సైదులు
కల్వకుర్తి-మ॥నగర్

కె. హర్ష
7సం॥ ఏప్రిల్-20
శోభ-మల్లారెడ్డి
వెలిమినేడు-నల్లగొండ

ఎ. రక్షిత
3సం॥ ఏప్రిల్-24
కవిత-చందర్
ఔరంగాబాద్

హర్షిత
1సం॥ ఏప్రిల్-24
అనిత-జోగిందర్
అచ్చంపేట-మ॥నగర్

వై. చైతన్యకృష్ణ దీపక్
2సం॥ ఏప్రిల్-26
జ్యోతి-మహేష్
సూర్యనగర్-విజయనగరం

డింపుల్
1సం॥ ఏప్రిల్-2007
శాంతి-వేలాయుదం
జీవకోన-తిరుపతి

పి. మౌనికశ్రీ
ఏప్రిల్-21
రామకృష్ణనాయుడు
నందికొట్కూరు-కర్నూలు

ఎండి. జియా
2సం॥ ఏప్రిల్-24
రేష్మ-జలీల్అహ్మద్
కర్నూలు

అభివృద్ధి చెందడానికి అడ్డదారులు లేవు



కథా నిలయం శ్రీకాకుళం

మన అతిథి

పేరు	:	లక్కసాని వేణుగోపాలరెడ్డి
తల్లిదండ్రులు	:	అక్కమ్మ, ఎల్.వెంకటరెడ్డి
పుట్టిన స్థలం	:	కామిరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా
చదువు	:	ఎంకాం, పిహెచ్‌డి
స్ఫూర్తి	:	అన్నయ్య ఎల్.ఎస్ రెడ్డి
ప్రస్తుతం	:	ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి
పదవులు	:	2002-05వరకూ నాగార్జునా యూనివర్సిటీ ఉపకులపతి, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా 1996-2006 వరకూ, మేనేజ్‌మెంట్ విభాగంలో డీన్‌గానూ, విభాగాధిపతిగానూ, బోర్డాఫ్ స్టడీస్ ఛైర్మన్‌గానూ, 2006-07లో ఆల్ ఇండియా కామర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు.
అవార్డులు	:	కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ వారిచే Didactical Environmental Education Doctrine, భారతప్రభుత్వంచే ఎన్‌సిసి గౌరవ కల్నల్ అవార్డు, రోటరీ ఇంటర్నేషనల్ వారిచే రోటరీ ఒకేషనల్ ఎక్సిలెన్సీ అవార్డు, 2006 సంవత్సరానికి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డి.లిట్, 95వ సైన్స్ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా జనరల్ ప్రెసిడెంట్ అవార్డు, 2008లో సౌత్ ఆసియా వర్చువల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ వారిచే లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డు
ఇష్టపడేవి	:	కష్టపడటం, పుస్తకాలు చదవడం, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయడం
ఇష్టంలేనివి	:	ఒకరిని అనవసరంగా విమర్శించడం
లక్ష్యం	:	విద్యార్థి శ్రేయస్సుకు పాటుపడటం, సంస్థను ప్రగతిపథంలో నడపడం

కష్టపడాలి. అభివృద్ధి చెందడానికి అడ్డదారులేమీ ఉండవు. ప్రపంచీకరణ నేపథ్యంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మనమూ మారాలి. సమాజం కూడా కొత్త మార్పులను ఆహ్వానించాలి. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంతో మనం పోటీపడుతూ మన దేశాభివృద్ధికి కృషి చేయాలి. కాలానుగుణంగా మారుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలి.

ఎల్. వేణుగోపాల్ రెడ్డి

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	3
సీరియల్	...	8
సినిమా	...	10
మనసా... తెలుసా	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
లాహిరి లాహిరిలో	...	20
సలహాలు	...	22
రుచి	...	23
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...



విజ్ఞాన వీచిక... 4

సైన్సు పెరిగినా ఈ సంక్షోభమేంటి?

మంచిపుస్తకం ...6

విశ్వ విజ్ఞాన వీక్షణం

కథ ... 18

పులిబోను





ఉగాది విశేషాలు తెలుసుకున్నాం

తెలుగు వారి తొలి పండుగ "ఉగాది" సందర్భంగా వచ్చిన కవర్ స్టోరీ బాగుంది. పలు రాష్ట్రాలలో కొత్త సంవత్సరం ఆరంభం నాడు జరిపే వేడుకలను గురించిన విశేషాలను నాటి సంచికలో తెలుసుకున్నాం. వివిధ రాష్ట్రాలలోని వారు సంప్రదాయకంగా జరుపుకునే సంవత్సరాది పండుగ విధానాలు, వారి వారి భాషల్లోని పేర్లు ఆసక్తిని కలిగించాయి. అలాగే రుచి శీర్షికలో ప్రతివారం మీరు అందిస్తున్న వంటకాలు వెరైటీగా ఉంటున్నాయి. ఈ శీర్షికలో వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఉపయోగపడే టిప్స్, జ్యూస్‌ల తయారీ విధానాలు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

గొల్లమందల సురేష్ కుమార్,
సీతారాంపురం, ఖమ్మం.

చక్కటి సందేశం

ఈ వారం ఉగాది సందర్భంగా "ఉగాది ఊసులు" శీర్షికతో... వివిధ రాష్ట్రాలలో జరుపుకుంటున్న ఉగాది వేడుకల గుర్చి తెలియజేయడం బాగుంది. బింగి సత్యనారాయణ "రుణం" కథను చక్కటి సందేశంతో ముగించడం నచ్చింది. చందు సినిమా కబుర్లు బాగుంటున్నాయి.

కె.కాశీ విశ్వేశ్వరరావు,
విశాఖపట్నం.

ఊసులు బాగున్నాయి

ఏప్రిల్, 6 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో ప్రచురించిన ఉగాది ఊసులు బాగున్నాయి. ఉగాది పూర్వాంతర నామధేయం యుగాది. యుగ యుగాల చరితకు పలుకుతుంది నాంది. ఈ ఉగాది తెలుగు వారి తొలి తెలుగు సంవత్సరాది. తెలుగు వారందరూ సంప్రదాయ బద్ధంగా జరుపుకునే తొలి పండుగ. షడ్రుచుల సమ్మిళితమైన జీవితానికి ఈ ఉగాది పండుగ నిదర్శనం. సర్వధారి నామ సంవత్సరంగా పిలువబడే ఈ తెలుగు సంవత్సరం నిత్యశోభాయమానంగా వెలుగొందాలన్నదే మా అందరి అకాంక్ష.

మేడూరి సత్యనారాయణ,
హైదరాబాద్.

నిజంగానే మంచి పుస్తకం

తెలుగుకు ప్రాచీన ప్రతిపత్తి ఇచ్చే వరకు ఉద్యమించాల్సిందే అంటున్న ముఖ్య అతిథి తుర్లపాటి కుటుం బరావు గారితో మేం ఏకీభ విస్తున్నాం. ఈ వారం ఇచ్చిన ఓ మంచి పుస్తకం నిజంగానే మంచి పుస్తకం. ఇది కమ్యూనిస్టు ఉద్యమ నేత మోటూరు హనుమంతరావు గారి కృషిని చక్కగా చూపింది. అట్టమీది కథలో కళ్ళు... ప్రపంచానికి వాకిళ్ళు అంటూ చక్కని ఆర్టికల్ రాసిన డా॥ కాకర్లమూడి విజయ్‌గారికి హృదయపూర్వకమైన వందనాలు. ఇందులో మేము ఎన్నో నూతనమైన సత్యాలను తెలుసుకున్నాం. నవ్వుల్-పువ్వుల్ జోక్స్ కడుపుబ్బ నవ్వించాయి. కొత్త పుస్తకాల గురించి చక్కగా పరిచయం చేస్తున్న తీరు బాగుంది. చిన్న పిల్లల దగ్గరనుండి పెద్దల వరకూ చదువుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు గనుక 'హ్యాపీ బర్త్‌డే' ఫొటోలు-పిల్లలకు మంచి ఆనందం కలిగిస్తున్నాయి. ఆదివారం అను బంధాన్ని ఆ విధంగా తీర్చి దిద్దుతున్న సంపాదక వర్గానికి నా నిండైన శుభవందనాలు.

కర్రా వరప్రసాద్, యలమర్రు
కండ్రిక, కృష్ణా జిల్లా.

సందర్భోచితం

ఏప్రిల్ నెల తొలి ఆదివారం సంచిక స్నేహలో అట్టమీది కథగా 'ఉగాది ఊసులు' అందించటం సందర్భోచితంగా ఉంది. వివిధ ప్రాంతాలలో ఉగాదిని ఎలా జరుపుకుంటారో వివరించటం బావుంది. 'ఉగాది పచ్చడి' గురించి వివరణ ఇవ్వడం బావుంది. నేటి తరం కొత్తతరం వారికి అవగాహన కలిగించినట్లయింది. రాజస్థాన్‌లోని మార్వాడీలు కొత్త సంవత్సర వేడుకను దీపావళి రోజునే జరుపుకోవటం ఆశ్చర్యమనిపించింది. 'ఆరోగ్యం'లో పిల్లలకు పోషకాహారం ఎంతో అవసరమని ఎన్నో విషయాలను తెలుసుకున్నాం. 'సలహాలు' శీర్షిక ద్వారా, అనేక సందేహాలు నివృత్తి అవటమేకాక న్యాయ సంబంధ విశేషాలను అవగాహనన చేసుకోగలుగుతున్నాం. 'సినిమా కబుర్లు', 'వనమాలి' సంగతులు మా దరి చేరాయి. వాడి పదేసిన ఆయు ధాలలో చేసిన కళాఖండాలు ముచ్చట గొలిపేలా ఉన్నాయి. మెరు గైన సమాజం కోసం 'వినిమయ సంస్కృతి' నుంచి తక్షణమే బయట పడాలంటున్న మన అతిథి 'మేడిపల్లి రవికుమార్' గారి అభిప్రాయం సహేతుకంగానే ఉంది. ధన్యవాదాలతో...

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం జంక్షన్,
శ్రీకాకుళం టౌన్.

చక్కగా ఇచ్చారు

ఉగాది ఊసులు అందించారు. ఇది మన తెలుగు వారి తొలి పండుగ. పెద్దల ఆశీస్సులు అందుకుని కోవెలకు వెళ్లి రాశిఫలాలు వింటాం. ఇదే విధంగా ఇతర రాష్ట్రాలలో ఉగాదిని ఎలా జరుపుకుంటారో చక్కగా ఇచ్చారు. అభినందనలు.

అనుపోజు సత్యనాగరాజు,
రాజీవ్‌నగర్‌కాలనీ, విజయనగరం.

'రుణం' బాగుంది

మెరుగైన సమాజం చేస్తానంటున్నాడు ఆరుద్ర దత్త పుత్రుడు. ఉగాది రుచులు చూపడమే కాక విస్తారంగా వ్యాసాన్ని రుచి చూపించారు. టొమేటో పలావ్ ఏంది? ఎత్తు భారం, గ్రేప్‌జ్యూస్, మిక్చరు కమ్మగా వుంటుంది. బంగారు చేప కంగారుగా ఉంది. పద్ధతి మార్పు పద్ధతిగా వుంది. మణిగోపాల్ మన్నించే పాటలు బాగానే ఉంటాయి. రుణం కథ బాగుంది. ముఖచిత్రంలో చిన్నారి చక్కగా ఉంది.

వాస్తురామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.



కవితలు-పాటలకు ఆహ్వానం

చిట్లిన ఎర్రని సూర్యుడు ఒక్కటయితే తప్ప, చీలిన ఉద్యమ చైతన్యం ఏకమైతే తప్ప, ఎర్రజెండాల పార్టీలన్నీ ఐక్యమైతే తప్ప - ఈ వ్యవస్థ మారదని నమ్మే అభ్యుదయ కలాలనుండి జాలువారిన కవితలు, పాటలతో వెలువడనున్న సంకలనాలకు రచయితల నుండి కవితలు, పాటలను ఆహ్వానిస్తున్నాం. ప్రముఖ దర్శకులు, రచయిత బాబ్జీ దీన్ని పర్యవేక్షిస్తున్నారు.

<u>రచనలు చేరవలసిన చివరితేదీ:ఏప్రిల్ 25, 2008.</u>

పంపవలసిన చిరునామా: బాబ్జీ సినీ దర్శకుడు,
ఇంటి నెం. 8-245, ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, మియాపూర్ పోస్ట్,
షేర్‌లింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-500050.
సెల్‌నెం: 9346688937.

డాక్టర్ రేవతి రామస్వామి,
కన్సల్టెంట్ గైనకాలజిస్ట్,
మెడిసిటీ హాస్పిటల్స్, హైదరాబాద్.
ఫోన్ : 9703130340

కథా నిలయం
శ్రీకాకుళం

సిజేరియన్ ఎప్పుడు అవసరమౌతుంది?

"ఈ తరం మహిళలకు సిజేరియన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పట్టణాల్లో జరిగే ప్రసవాల్లో సిజేరియన్‌దే ప్రముఖ స్థానం. తర్వాతి స్థానం సాధారణ ప్రసవానిది. అసలు సిజేరియన్ ఎప్పుడు అవసరమౌతుంది? సాధారణ ప్రసవం ఎందుకు వీలు కాదు? సాధారణ ప్రసవం అవ్వాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి విషయాలను ఈ వారం తెలుసుకుందాం."

తొమ్మిది నెలలు పూర్తయ్యాక ప్రసవం అవుతుంది. ప్రసవం రెండు రకాలు. ఒకటి సాధారణ ప్రసవం. రెండు సిజేరియన్ ద్వారా. సాధారణ ప్రసవం అవ్వాలంటే గర్భిణికి ఎలాంటి సమస్యలూ ఉండకూడదు. అప్పుడు ప్రసవం సుఖంగా అవుతుంది. కొన్ని సమస్యల వల్ల సిజేరియన్ చేయాల్సి ఉంటుంది.

పెల్విస్ (కటివలయం)చిన్నగా వుండడం

గర్భంలోని పిండం 36 వారాల వరకు పెల్విస్ పైనే ఉంటుంది. 38 వారాల నుంచి నెమ్మదిగా పెల్విస్‌లోకి జారుతుంది. అప్పుడు సాధారణ ప్రసవం అవుతుంది. పెల్విస్ ఆకారం, పరిమాణం చిన్నగా వుంటే సిజేరియన్ అవసరమౌతుంది. ముఖ్యంగా పొట్టిగా ఉన్నవారిలో పెల్విస్ చిన్నగా ఉంటుంది. ఈ సమస్యను తెలుసుకోవడానికి పివి ఎగ్జామినేషన్ చేస్తారు.

తల్లీబిడ్డల సమస్యలు

తల్లికి అధిక రక్తపోటు, మధుమేహం, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు (హెచ్ఐవి, హెచ్‌పివి), ఇతర అనారోగ్యాల వల్ల సాధారణ ప్రసవం కాదు. సిజేరియన్ చేయాల్సి వుంటుంది. ఇక బిడ్డకు సంబంధించి.. బలహీనంగా ఉండదం. సాధారణ బరువు (2.5 నుంచి 4 కేజీలు) కంటే ఎక్కువ బరువు వుండడం (4 కేజీల పైగా బరువు ఉన్నప్పుడు సిజేరియన్ అవసరం).

తల్లికి జననేంద్రియాలకు సంబంధించిన చర్మ వ్యాధులు ఉన్నప్పుడు మాయ (ప్లెజెంట) గర్భసంచి కింది భాగంలోకి చేరుతుంది. ఇలా చేరడం వల్ల బిడ్డ బయటికి రావడం కష్టమవుతుంది.

గర్భిణికి గుర్రపు వాతం క్రమంగా అధికమవుతుంటే సాధారణ ప్రసవం వరకు వేచి వుండడం ప్రమాదం.

గర్భంలోని బిడ్డ గుండె క్రమపద్ధతిలో కొట్టుకోకపోవడం, బొడ్డుతాడు గర్భాశయ ముఖద్వారం వద్దకు రావడం, కొన్ని సార్లు ఇది ఒత్తిడికిగురై బిడ్డకు ఆక్సిజన్ సరఫరా నిలిచిపోతుంది.

బిడ్డ పొజిషన్

గర్భంలో బిడ్డ తల కిందికి, కాళ్లు పైకి వుంటాయి. కొన్నిసార్లు కాళ్లు కిందికి రావడం, బిడ్డ అడ్డం తిరగడం వల్ల సాధారణ ప్రసవం చేయడం కుదరదు. కొన్నిసార్లు బొడ్డుతాడు బయటికి వస్తుంది. దీన్ని అత్యవసర పరిస్థితిగా భావిస్తారు. సిజేరియన్ చేసి బిడ్డను బయటికి తీయాల్సి వుంటుంది.

కవలలు, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు సిజేరియన్ అవసరం ఏర్పడవచ్చు.

సాధారణ ప్రసవానికి...

ప్రసవానికి మానసికంగా సిద్ధమవ్వాలి. పురిటి నొప్పులకు భయపడి, ఏదో జరుగుతుందని ఆందోళన చెందకూడదు. ఇవి సాధారణమేనని భావించాలి. దీనిపై ఉన్న అపోహలను డాక్టర్‌ను అడిగి నివృత్తి చేసుకోవాలి. అంతే కాని ఇరుగు పొరుగు వారు చెప్పే వాటికి విలువివ్వకూడదు. ప్రసవ సమయంలో బిడ్డ బయటికి రావడానికి గర్భసంచి సంకోచిస్తుంది. ఈ సమయంలోనే నొప్పులొస్తాయి. ఇది సహజంగా జరిగేదే. గర్భం దాల్చినప్పటి నుంచి సరైన ఆహారపు అలవాట్లను పాటించాలి. క్రమం తప్పకుండా డాక్టర్‌ను కలవాలి. డాక్టర్ సలహా మేరకు నడక, వ్యాయామం చేయాలి. ప్రసవానికి ముందు డాక్టర్ సూచన ప్రకారం 'పెల్విస్ వ్యాయామం' చేయడం వల్ల సుఖప్రసవం జరుగుతుంది.

సిజేరియన్ వల్ల కలిగే సమస్యలు

❖ఇన్‌ఫెక్షన్ అయ్యే ప్రమాదం వుంది. ❖ అధిక రక్తస్రావం కావచ్చు.
❖ రక్తం గడ్డకట్టవచ్చు.

(అంతర్జాతీయ సిజేరియన్ అవగాహనా మాసం సందర్భంగా...) ❄



ఎస్. వెంకట్రావు



సైన్సు పెరిగినా ఈ సంక్షోభమేంటి?

"ఎంత విచిత్రమైన పరిస్థితి?....సైన్సు అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనుషులకు ఆహారం కొరత ఉండకూడదు. జన్యుమార్పిడి పంటలు కనిపెట్టారు. కొత్త కొత్త వంగడాలు తయారుచేశారు. నేలను శాస్త్రీయంగా ఉపయోగించుకునే పద్ధతులు కనిపెట్టారు. సముద్రం పాలయ్యే నీళ్లను ప్రాజెక్టులు కట్టి పొలాలకు మళ్లించి రెండు, మూడు పంటలు పండించే స్థితి కల్పించారు. రోగాలకు మందులు కనిపెట్టారు. ఇదంతా సైన్సు-సాంకేతికాభివృద్ధి వల్ల జరిగింది. భూమి ఉత్పాదకత పెరిగింది. ఇంకా పెంచడానికి కావలసినన్ని అవకాశాలు ఏర్పడ్డాయి. కాని ఇన్ని అవకాశాలున్నా ఈ ఆహార కొరత ఎందుకు వచ్చింది? సైన్సును మానవాళికి ఉపయోగపెట్టుకోలేని దుస్థితి ఎందుకొచ్చింది? అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఇబ్బడిముబ్బడి ఆహారం పండించాల్సిన సితిలో వ్యవసాయ సంక్షోభం ఎందుకు వచ్చింది?"

"వ్యవసాయ పంటలను కార్లకు ఇంధనంగా వాడితే ఆహారం ధరలు ఆకాశానికి ఎగబాకుతాయి. దాని పర్యవసానాలు చాలా 'విషాదకరంగా' ఉంటాయి"......ఏడాది క్రితం 2007లో క్యూబా విప్లవ నేత ఫైడల్ కాస్ట్రో చెప్పిన మాటలివి. అనారోగ్యంతో ఉన్న తనను పరామర్శించడానికి వచ్చిన వెనిజులా అధ్యక్షుడు హ్యూగో ఛావెజ్‌తో కాస్ట్రో ఈ మాటలు చెప్పాడు. తరువాత ఆయన క్యూబా అధికార పత్రిక "గ్రాన్మా"లో ఈ అంశంపై అనేక వ్యాసాలు రాశాడు. కమ్యూనిస్టు వ్యతిరేకత, క్యూబా వ్యతిరేకత జీర్ణించుకున్న పశ్చిమదేశాల మీడియా ఆ సీనియర్ నేత మాటల్నిగాని, ఆయన రాసిన వ్యాసాలను గాని పట్టించుకోలేదు. పశ్చిమదేశాల మీడియాలో రాలేదు కాబట్టి మన దేశ మీడియాలో కూడా రాలేదు. కాని ఏడాది తరువాత ఇప్పుడు జరుగుతున్నదేమిటి? కాస్ట్రో చెప్పింది అక్షర సత్యాలని ప్రపంచ ఆహార రంగంలో జరుగుతున్న విపరిణామాలు తెలుపుతున్నాయి. మనుషులు తినే అన్నాన్ని కార్లకు ఇంధనంగా ఉపయోగించడం వల్ల ఆహార కొరత ఏర్పడింది. ఆహారాన్ని కార్లకు ఇంధనంగా వాడిన ధనికులు బాగానే ఉన్నారు. కాకపోతే మార్కెట్‌లో వారు ఆహారానికి అధిక ధరలు పెట్టాలి గనుక కాస్త ఇంటి బడ్జెట్‌లో తేడాలు వచ్చాయి. కాని పేదలు, కోట్లాదిమంది పేదలు ఆహారం అందక ఆకలి చావులకు గురియవుతున్నారు. ఏడాదిలో మరో 50 కోట్లమంది దారిద్ర్య రేఖ దిగువకు చేరుకున్నారని ఐక్యరాజ్యసమితి చెప్పింది.

ఇప్పటికిప్పుడు ప్రపంచంలోని దాదాపు 33 దేశాల్లో ఆహార కొట్లాటలు, లూటీలు, హింసాకాండ సాగుతోందని ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. వేల సంఖ్యలో పేదలు ఆకలి చావులకు గురియవుతున్నారు. ఆహార కొరత ఏర్పడిన ఆఫ్రికా దేశాల జాబితాకు ఇటీవలెనే హైతీ, ఈజిప్టు కూడా చేరాయి. కామెరూన్, కోటె డి ఐవోరె, సెనెగల్, బుర్కినా ఫాసో, ఇథియోపియా, ఇండోనేషియా, మెడగాస్కర్, థాయ్‌లాండ్, పాకిస్థాన్‌లలో చాలా రోజుల నుండి ఆహారం కోసం అల్లర్లు జరుగుతున్నాయి. ఆహారాన్ని కార్లకు వాడి మనుషులను ఆకలి చావులకు గురిచేయడం "మానవాళిపై చేసే నేరం" అని కాస్ట్రో అన్నాడు. నిన్న కాస్ట్రో అన్న ఈ మాటలే నేడు ప్రపంచంలోని పలువురు మేధావులు చెబుతున్నారు. ప్రజలందరూ చెబుతున్నారు. "ఫైడల్ కాస్ట్రో మీద ఇతరుల్లా నాకు అభిమానం లేదు. కాని 2007లో ఆయన జీవ ఇంధనాల విషయంలో చేసిన హెచ్చరికలు అక్షర సత్యాలయ్యాయి...అనారోగ్యంతో ఉన్న ఆ మహానేత చెప్పిన విషయాలే నేడు పశ్చిమదేశాల్లో ప్రతిఒక్కరూ మాట్లాడుతున్నారు" అని ఇంటర్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీకి చెందిన బ్రస్సెల్స్ విలేకరి డేవిడ్ క్రోనిన్ ఇటీవల ఒక వ్యాసంలో పేర్కొన్నాడు. మొక్కజొన్న, పంచదార ఇతర పంటలను జీవ ఇంధనాల తయారీకి మళ్లించడం ఆపకపోతే ప్రపంచంలో మరిన్ని కోట్లమంది ప్రజలు ఆకలి చావులకు గురియవుతారని, ఆహార సంక్షోభం మరింత ముదురుతుందని ఐరాస నిపుణులే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే అంతా బయో ఇంధనం వల్లనే జరగడం లేదు, ఆహార సంక్షోభానికి ఇతర కారణాలున్నాయని కూడా కొందరు చెబుతున్నారు. ఆ ఇతర కారణాల గురించి కూడా ఫైడల్ కాస్ట్రో అనేక సందర్భాల్లో చెప్పి ఉన్నారు. ఇటీవల ఆఫ్రో-భారత్ శిఖరాగ్ర సభకోసం మన దేశానికి వచ్చిన ఉగాండా అధ్యక్షుడు యోవెరి ముసెవెని మాట్లాడుతూ "కాస్ట్రో పదేళ్ల క్రితమే ఆహార సంక్షోభం గురించి హెచ్చరించారు" అని చెప్పాడు. "పశ్చిమ దేశాల వినిమయతత్వాన్ని నియంత్రించకపోతే ఏమౌతుంది? చైనా కూడా అదే రకమైన

వినిమయ ప్రపంచంలోకి అడుగిడితే ఇక అంతే సంగతులు అని కాస్ట్రో అనాడు చెప్పిందే ఇప్పుడు జరుగుతోంది" అని ముసెవెని పేర్కొన్నాడు.



ఎంత విచిత్రమైన పరిస్థితి?.....సైన్సు అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనుషులకు ఆహారం కొరత ఉండకూడదు. జన్యుమార్పిడి పంటలు కనిపెట్టారు. కొత్త కొత్త వంగడాలు తయారుచేశారు. నేలను శాస్త్రీయంగా ఉపయోగించుకునే పద్ధతులు కనిపెట్టారు. సముద్రం పాలయ్యే నీళ్లను ప్రాజెక్టులు కట్టి పొలాలకు మళ్లించి రెండు, మూడు పంటలు పండించే స్థితి కల్పించారు. రోగాలకు మందులు కనిపెట్టారు. ఇదంతా సైన్సు-సాంకేతికాభివృద్ధి వల్ల జరిగింది. భూమి ఉత్పాదకత పెరిగింది. ఇంకా పెంచడానికి కావలసినన్ని అవకాశాలు ఏర్పడ్డాయి. కాని ఇన్ని అవకాశాలున్నా ఈ ఆహార కొరత ఎందుకు వచ్చింది? సైన్సును మానవాళికి ఉపయోగపెట్టుకోలేని దుస్థితి ఎందుకొచ్చింది? అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఇబ్బడిముబ్బడి ఆహారం పండించాల్సిన స్థితిలో వ్యవసాయ సంక్షోభం ఎందుకు వచ్చింది?

దీనికి సమాధానం కూడా కాస్ట్రో చెప్పాడు. అమెరికా అనుసరిస్తున్న విధానాలే దీనంతటికీ కారణమని ఆయన చెప్పాడు. అలా ఆయన చెబితే ఆయన కమ్యూనిస్టు కదా! అలాగే చెబుతాడులే అన్నవారే నేడు ఆహార సంక్షోభానికి కారణం అమెరికా ముందుకు తెచ్చిన ప్రపంచీకరణ విధానాలే అని స్పష్టం చేస్తున్నారు. 50 ఏళ్ల క్రితం కార్పొరేట్ వ్యవసాయ వాణిజ్యం (అగ్రి బిజినెస్) ప్రారంభమైనప్పటినుండి సంక్షోభం ప్రారంభమైందని నిపుణులు చెబుతున్నారు. జన్యుమార్పిడి పంటల పరిజ్ఞానం ఈ కార్పొరేట్ సంస్థల గుత్త సొత్తుగా మారడం, వ్యవసాయంలో కార్పొరేట్ పద్ధతులు ప్రవేశపెట్టడం, డబ్ల్యుటిఓ నిబంధనలు.....వగైరాలన్నీ గత యాభయ్యేళ్ల కాలంలో వ్యవసాయాన్ని ప్రపంచ సంక్షోభం దిశగా నడిపాయని చెబుతున్నారు. 1995 నుండి ఇప్పటివరకు వ్యవసాయోత్పత్తుల ధరలు 200 శాతం పెరిగాయి. అంటే రైతులు లాభపడి ఉండాలి. కాని ఈ కాలంలోనే అనేక వర్ధమాన దేశాల్లో రైతులు దివాళా తీశారు. మన దేశ చరిత్రలోనే మొదటిసారిగా పంటలు బాగా పండి కూడా వేలాది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం ప్రారంభించారు. అంటే వ్యవసాయోత్పత్తులకు పెరిగిన ధరల వల్ల వచ్చే డబ్బు కార్పొరేట్ సంస్థల బొక్కసాల్లోకి పోయి, రైతులకు సంక్షోభం, ప్రజలకు ఆకలి మిగిలిందన్న మాట.

ఇప్పుడు చెప్పండి, లోపం ఎక్కడుందో? సైన్సు-సాంకేతిక రంగానిది తప్పు కానే కాదు. ఎందుకంటే అది ఆహారోత్పత్తి పెంచడానికి తను చేయాల్సిన పని సక్రమంగానే చేసింది. పోనీ రైతులది తప్పందామా? వారూ కష్టపడుతూనే ఉన్నారు. చెమటోడుస్తూనే ఉన్నారు. అధిక పంటలు పండిస్తూనే ఉన్నారు. ప్రజలది తప్పా? సామాన్యుని దగ్గరనుండి మేధావుల వరకు అందరూ ఆహార సంక్షోభం ఉండకూడదనే అనుకుంటున్నారు. ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలనేదే అందరి వాదన. కాని జరుగుతున్నది దానికి విరుద్ధం. ఆహారాన్ని కార్ల ఇంధనాలకు వాడడం, వ్యవసాయంపై పెట్టుబడులు తగ్గడం, వ్యవసాయం కొద్దిమంది చేతుల్లోకి పోవడం...ఇవన్నీ వ్యవస్థాగత లోపాలు. ఈ వ్యవస్థలోని లోపాలు. ఈ వ్యవస్థాగత లోపాలకు అగ్రస్థానంలో ఉన్నది అమెరికా. దాని విధానాలు. ఈ విషయాన్నే పదేళ్ల క్రితం కాస్ట్రో చెప్పాడు. ఆయన దీన్ని కొత్తగా కనిపెట్టలేదు. మహా శాస్త్రవేత్త కార్ల్ మార్క్స్ చెప్పిన విషయాన్నే కాస్ట్రో ప్రస్తుత పరిస్థితులకు అన్వయించి చెప్పాడు. సైన్సు-సాంకేతికాభివృద్ధి, మానవాళి అభివృద్ధికి ఎన్ని అవకాశాలు కల్పించినా ప్రపంచ మానవాళి నిర్మించుకున్న సామాజిక వ్యవస్థ ఆ అవకాశాలను వినియోగించుకునే స్థితిలో లేకపోతే సంక్షోభాలు వస్తాయని మార్క్స్ చెప్పాడు. సంక్షోభాలు పోవాలంటే అవకాశాలు వినియోగించుకోవాలి. అవకాశాలు వినియోగించుకోవాలంటే దానికి అడ్డుపడుతున్న నేటి సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చుకుని కొత్త సామాజిక వ్యవస్థను నిర్మించుకోవాలి. సామాజిక మార్పుతోనే సంక్షోభాలు పోతాయని మార్క్స్ శాస్త్రీయంగా వివరించాడు. ఆ మహనీయుడు చెప్పిందే కాస్ట్రో పునరుద్ఘాటించాడు. వారు చెప్పింది అక్షర సత్యమని నేటి పరిణామాలు తెలుపుతున్నాయి.

❄





తెర

విజ్ఞానమే లేకపోతే మానవులు ఇప్పుడున్న స్థితిలో వుండేవారు కాదు. అసలు ప్రకృతి ప్రళయాలను తట్టుకుని మనగలిగేవారు కూడా కాదు. తొలిసారి నిప్పు కనుక్కున్నప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రతిదీ పరిశీలించి పాఠాలు నేర్చుకోవడం వల్లనే మానవ విజ్ఞానం విస్తరించింది. పైగా మానవ విజ్ఞానం అనేది ఏ ఒక్క రంగానికో అంశానికో పరిమితమైనది కాదు. మానవ మహాప్రస్థానంలో శాఖోపశాఖలుగా విస్తరించిన విజ్ఞానాన్ని ఎవరైనా ఒక్క దెబ్బతో తెలుసుకోగలిగిన అవకాశమూ లేదు. బుద్ధిశాలులు రాసిన వివిధాంగాల వేలవేల గ్రంథాల లోతుపాతులు తెలుసుకున్నకొద్దీ ఇంకా తెలుసుకోవాలనిపిస్తుంది. ఈ నిరతాకాంక్ష, జ్ఞాన పిపాసలే ఆధునికతకు బాట వేశాయి. అదిగో అలాంటి ఒక నిత్యాన్వేషి అందించిన అపార అపురూప జ్ఞానసముద్రమే 'విశ్వ విజ్ఞాన దర్శిని'.

విశ్వ విజ్ఞాన వీక్షణం

కమ్యూనిస్టు ఉద్యమంతో పెనవేసుకున్న పాత్రికేయుడు, మేధావి జొన్నలగడ్డ నరేంద్రదేవ్ రచించిన ఈ పుస్తకంతో పోల్చదగిన గ్రంథాలు చాలా చాలా తక్కువే.. చిన్న అక్షరాలతో దాదాపు 400 పేజీలున్న ఈ పుస్తకం స్పృశించని అంశాలు లేవనే చెప్పొచ్చు. కేవలం విజ్ఞానం మాత్రమే కాక చరిత్ర, కళలు, సాహిత్యం తదితర అన్ని రంగాలనూ రేఖామాత్రంగా పరిచయం చేసే పుస్తకమిది. ఇందులోని విషయాలన్నీ ఒక్క చోట దొరకడం అనేది వూహకందని విషయం. ఆ విధమైన 'ఆల్ ఇన్ వన్' గా దీన్ని అభివర్ణించవచ్చు.

విజ్ఞానమే వెలుగు అన్న భాగంతో పుస్తకం మొదలవుతుంది.తమసోమా జ్యోతిర్గమయ అన్న సంస్కృత సూక్తితో ఆరంభించారు. ఆ పైన విజ్ఞానం అన్న మాటకు నిర్వచనమిచ్చారు. భారతీయ పురాణాలలోనూ, వివిధ దేశాల మత గ్రంథాలలోనూ జ్ఞానం గురించి వున్న సూక్తులను, చరణాలను ఉటంకించారు. అలాగే చరిత్రలో నాయకులు, మేధావులు దీనిపై చేసిన వ్యాఖ్యలను ఇచ్చారు. విజ్ఞానమే అంతిమ శ్రేయస్సు అంటాడు సోక్రటీస్. అజ్ఞానము, సోమరితనము అను రెండు పురుగులు మనను తిని వేస్తున్నాయి అంటాడు మహాత్మాగాంధీ. విజ్ఞానం స్వర్గానికి ఎగరవేయగల రెక్క అని షేక్స్పియర్ అంటే మానవుని కష్టాలన్నిటికి మూలం అజ్ఞానం, క్రమశిక్షణా రాహిత్యం అంటాడు కౌటిల్యుడు. మానవ జాతి సముపార్జించుకున్న విజ్ఞానం అంతటితో మేధస్సును సుసంపన్నం చేసుకున్నప్పుడే సామ్యవాదులం కాగలమంటాడు లెనిన్. ఈ చివరి వాక్యమే నరేంద్ర దేవ్‌ను ఇంతటి కృషికి పురికొల్పిందనుకోవచ్చు. ఈ పుస్తకంలోని ప్రతిభాగంలోనూ ఇలాగే సూక్తులు, శ్లోకాలు వుంటాయి. అవి పాఠకులకు ఆసక్తి కలిగించడమే కాక వెతుక్కునే పని తగ్గిస్తాయి.

మొదటి అధ్యాయంలో విశ్వరహస్యాలు, తారలు సూర్య చంద్రులు ఖగోళ భూగోళాదులు వగైరాల గురించి తెలుసుకుంటాం.ఇందులోనే జీవ పరిణామం,వాతావరణం, వైద్యం, ఖనిజ సంపద, నిర్మాణశాస్త్రం, సాగరశాస్త్రం వగైరాలన్నీ వుంటాయి. దాంతోపాటే భూగోళ శాస్త్రాన్ని పరిచయం చేసుకుంటాం.దేశాలు,భాషలు, మానవ జాతులు తదితరాలు పొందుపర్చారు. తర్వాత ఇదే అధ్యాయంలో రవాణా సాధనాలు, వార్తా సౌకర్యాలు,గడియారాలు,దుస్తులు, ఆభరణాలు, సౌందర్య పోషణ, కేశాలంకరణ, అగ్నిమాపకయంత్రాలతో సహా అనేకానేక విశేషాలు దొరుకుతాయి.

తర్వాత అధ్యాయం- సాంఘిక శాస్త్రాలు. మానవ శాస్త్రం, ప్రపంచ జనాభా, చరిత్ర పరిణామాలు, యుద్ధాలు-ఆయుధాలు, రాజకీయాలు, అర్థశాస్త్రం, న్యాయ శాస్త్రం,మతం, జ్యోతిష్యం, భాషా శాస్త్రం,తత్వశాస్త్రం,మనో విజ్ఞాన శాస్త్రం వంటి అన్ని సామాజిక విభాగాల వివరాలు ఇందులో వున్నాయి.

మూడవ అధ్యాయం- సృజన రంగాలైన కళలు-సాహిత్యం తీసుకున్నారు. ఇందులో శిల్పకళ, చిత్రకళ,నాట్యకళ, నాటకకళ, సంగీతం, సాహిత్యం, పత్రికారచన, విద్య, గ్రంథాలయాలు, క్రీడలు,ఫోటోగ్రఫీ, సినిమా, స్టేషనరీ,అచ్చు యంత్రం అన్న ఉపశీర్షికల కింద సమాచారం అందించారు.

పుస్తకం మౌలికంగా రెఫరెన్సు గ్రంథమైనప్పటికీ రచయిత బహుముఖ పరిజ్ఞానం, విస్తృత గ్రంథ పరిచయం కారణంగా అమితాసక్తి కరంగా రూపొందింది. మామూలుగా విజ్ఞాన సర్వస్వాలూ, నిఘంటువులూ, ఫ్యాక్ట్ ఫైండర్లు చాలా గొట్టుగానూ, కేవలం వివరాల జాబితాలుగానూ అనిపిస్తుంటాయి. పాఠకులను అంతగా ఆకట్టుకోవు గనకే వాటిని రచయితలు పరిశోధకులు విద్యార్థులు అవసరార్థం ఉపయోగించడమే జరుగుతుంటుంది. కాని ఈ గ్రంథం శైలి అందుకు పూర్తి భిన్నం. విజ్ఞాన విషయాలు ఎంత సాధికారికంగా చెబుతారో మానవాసక్తి అంశాలు అంతే బాగా అందిస్తారు.

ఉదాహరణకు సౌందర్య పోషణ, కేశాలంకరణ వంటి విభాగాలు కూడా సమాచార సమృద్ధంగా వుంటాయి. మూల గ్రంథాలలోని ప్రాథమిక పాఠాలతో పాటు పత్రికలలో వచ్చే విశేషాలనూ ఎప్పటికప్పుడు తీసి పెట్టుకోవడం వల్లనే రచయిత ఇంతటి కూర్పు చేయగలిగారు. 30 ఏళ్లపాటు తెలుగు ఇంగ్లీషు పత్రికలను, గ్రంథాలను వేల సంఖ్యలో పరిశీలించి సేకరించిన ఫలితంగానే దీన్ని రూపొందించగలిగానని రచయిత ముందు మాటలో చెప్పారు. పదిలక్షల పేజీలను పరిశీలించి నోట్సు రాసుకుని ఆయన పుస్తకంగా రాయబోతే పత్రికల కటింగ్స్‌తో కలసి పదివేల పేజీలువచ్చిందట! 1954 డిసెంబర్‌లో మొదటిసారి ఆయనకు ఈ సంకల్పం కలిగింది. 30 ఏళ్ల తర్వాత 1984లో తొలి సారిగా ముద్రించారు. తర్వాత పది ముద్రణలు తీసుకొచ్చారు. 1995 తర్వాత విశాలాంధ్ర వారు ఆ బాధ్యత చేపట్టి అయిదు ముద్రణల వరకూ తీసుకొచ్చారు. ఇలాంటి పుస్తకం ఇన్ని ముద్రణలు పొందడంలోనే దాని విశిష్టత విదితమవుతుంది. మొదటి ముద్రణకు ఆవుల సాంబశివరావు 'ముందు మాట' రాశారు.

ఎప్పుడూ 'వెనకచూపు' వుండే వ్యక్తులు లేదా కేవలం విద్యా సంబంధమైన మేధావులు గనక ఇలాంటి కూర్పు చేస్తే దాని తీరు మరోలా వుండేది. కాని నరేంద్రదేవ్ శాస్త్రీయ అవగాహన గల సామ్యవాది కావడంతో రాజకీయ పరిణామాలను, చరిత్రనూ సరైన దృక్కోణంలో అందించగలిగారు. సామ్రాజ్యవాదం, జాతీయ విముక్తి, దోపిడీ, పీడన, మూఢత్వం వంటి విషయాలపై ఆయనకు అవగాహన వుంది. చరిత్ర క్రమంలో వాటిని ఎలా అర్థం చేసుకోవాలన్న స్పష్టతా వుంది. అది ఆయన సేకరించిన విశేషాలు వివరాలలో కూడా గోచరిస్తుంది. అలా అని ఏ విధమైన పాక్షికతకూ లేదా పరిమితులకు ఆయన లోబడిపోలేదు. కనకనే కాలక్షేపానికి పనికివచ్చే కబుర్లను కూడా వదలిపెట్టకుండా ఇచ్చారు. కావాలని చిన్న అక్షరాలు ఎంచుకోవడం వల్ల కొద్ది పేజీలలోనే ఎక్కువ విషయం పొందుపర్చడం సాధ్యమైంది. సంఖ్యలు, గణాంకాలు కూడా ఆయన ఇచ్చారు. అవి కాలంతో పాటు మారేవే అయినా అప్పటి పరిస్థితిని స్థూలంగా అర్థం చేసుకోవడానికి బాగా అక్కరకు వస్తాయి. అలాగే అవసరమైన చోట తేదీలు సంవత్సరాల వారీగా కూడా చరిత్ర ఘట్టాలను చూడగలుగుతాము.

ఒక్కముక్కలో చెప్పాలంటే నరేంద్ర దేవ్ పుస్తకం నిజంగా మనతో 'విశ్వ విజ్ఞాన దర్శనం' చేయిస్తుంది. మానవ చరిత్ర అంచుల లోకి, విజ్ఞానపు లోతుల్లోకి తీసుకుపోతుంది. చదువరులను ఒక వింత అనుభూతికి గురి చేసి జిజ్ఞాసకు కొత్త వూపిరి పోస్తుంది. సభలు సమావేశాలలో మాట్లాడేవారికి, రచయితలకు పాత్రికేయులకు అధ్యాపకులకు ఇది అవశ్యం దగ్గరుండవలసిందే.

మహావిజ్ఞాన గ్రంథం
విశ్వ విజ్ఞాన దర్శిని
జె. నరేంద్రదేవ్
వెల: 140/-, పేజీలు: 387
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
అబిడ్స్, విజ్ఞాన్ భవన్,
హైదరాబాద్-500 001.

❄









కథా నిలయం
శ్రీకాకుళం

క్రేజీహార్స్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)
తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

అమెరికన్ డేగ

జరిగినకథ:

సెప్టెంబర్ 9 నాడు, కెప్టెన్ ఆన్సన్ మిల్స్ సైనికులకు ఓగ్లాలాలు, మిన్నెకాంజూల 'అమెరికన్ హార్స్' గ్రామం కనిపించింది. ఇక్కడుంటున్న ఇండియన్లు, గ్రాండ్ రివర్ వద్ద వున్న క్రేజీ హార్స్ క్యాంప్ వదిలి దక్షిణానికి తరలి పోవటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. కెప్టెన్ మిక్స్ వీళ్ల మీద దాడి చేశాడు గాని సియోలు తిరగబడ్డారు. జనరల్ క్రూక్ పంపిన అదనపు బలగాలు రావటం ఆలస్యమైంది.

(49వ భాగం)

అక్కడికి చేరిన వెంటనే క్రూక్ దళాలు కాల్పులు ప్రారంభించాయి. అమెరికన్ హార్స్, ప్రతిఘటించాడు. సాయంత్రానికి ఇద్దరు సైనికులు మరణించారు. తొమ్మిది మంది గాయపడ్డారు. క్రూక్ తన దూత ఫ్రాంక్ గ్రూవర్డ్ ద్వారా ఇండియన్లు తక్షణమే లొంగిపోవాలని సందేశం పంపించాడు. గ్రూవర్డ్‌కు సియో భాష తెలుసు. ఒకప్పుడు వాళ్లతో కలిసి బతికాడు.

"సైనికులు తమను కాల్చి చంపారని హామీ ఇస్తే లొంగిపోతున్నారు. క్రూక్ తరఫున వాగ్దానం చేశాను. వాళ్లు చేతులు పైకెత్తుకుని వచ్చి లొంగిపోయారు" అని చెప్పాడు గ్రూవర్డ్. అయితే అప్పటికే వాళ్లంతా తీవ్రంగా గాయపడ్డారు. కొందరు ప్రాణాపాయ స్థితిలో కూడా వున్నారు. అమెరికన్ హార్స్ పొత్తి కడుపు చీరుకుపోయింది. పేగులు బయటికొచ్చాయి. ఒక చెయ్యి రక్తసిక్తమైంది. మూడునాలుగేళ్ల చిన్న పిల్ల ఒక గుహలో ఏడుస్తూనే కనిపించింది. కెప్టెన్ మిల్స్‌ను చూసి పారిపోవటానికి ప్రయత్నించింది. సైనికులామెను పట్టుకుని, భోజనం పెట్టి ఓదార్చారు. ఇద్దరు స్త్రీలు అప్పటికే మరణించారు. చిన్న పిల్ల, ఒక మృతదేహాన్ని కౌగిలించుకొని ఏడ్చింది. ఆమె ఆ పిల్లకు తల్లి. మిల్స్ ఆ పిల్లను పెంచుకుంటానన్నాడు. ఒక సర్జన్ వచ్చి అమెరికన్ హార్స్ గాయం పరిశీలించాడు. చికిత్స వీలుపడదు. చలి మంట వేసి, పొట్టమీద బ్లాంకెట్ కప్పారు. రక్తస్రావం ఆగలేదు. ఆ రాత్రికే అమెరికన్ హార్స్ మరణించాడు.

బ్లాక్ మీద మరో దాడికి సిద్ధం కావాలని మిల్స్‌ను ఆదేశించాడు క్రూక్. "ఆ చిన్న పిల్లను నిజంగా పెంచుకుంటావా?" అని అడ్జుటెంట్‌లెమ్లీ నన్నడిగాడు. నేను పునరాలోచించాను. నిజమే నాభార్య ఇప్పుడు ఇష్టపడుతుందా! కొత్త చిక్కులెందుకని ఆ పిల్లనక్కడే వదిలేశాను" అని చెప్పాడు మిల్స్.

జనరల్ క్రూక్ సైనికులు, అమెరికన్ హార్స్ గ్రామం మీద దాడి చేసినప్పుడు, తప్పించుకున్న కొంతమంది సియోలు సిట్టింగ్‌బుల్‌కీ వార్త చేరవేశారు. సిట్టింగ్‌బుల్ గాక సుమారు, ఆరు వందల మంది యోధులతో తక్షణమే బయల్దేరి వచ్చారు గాని అప్పటికే గ్రామాన్ని పూర్తిగా ధ్వంసం చేసిన సైనికులు, ఆయుధాలు, మందుగుండు సామాగ్రి తగినంతగా లేని ఇండియన్లను వెనక్కు నెట్టి బ్లాక్‌హిల్స్‌లోకి వెళ్లిపోయారు.

అమెరికన్ హార్స్ గ్రామంలో ఒక టెపీ కూడా మిగల్లేదు. కనిపించిన వస్తువులన్నింటినీ నాశనం చేశారు సైనికులు. వంట సామాను ఒక చోట పోగు చేసి తగలబెట్టారు. భీతావహుడై, చేష్టలుడిగి చూస్తున్న వృద్ధులొకలిద్దరు మాత్రం కనిపించారు. గాయపడిన వాళ్లకు చికిత్స చేసి, మృతులను సమాధి చేశాడు సిట్టింగ్ బుల్. "మనమీద వాళ్లకెందుకంత కోపం? ఎక్కడా వుండనివ్వరా? యుద్ధం చేసినా, చేయకపోయినా తెల్లవాళ్ల చేతిలో నా చావు ఖాయం. ఆఖరిపోరాటం కోసం సిద్ధం కావాలి" అన్నారు యోధులు.

సైనికుల నుండి దూరంగా వెళ్ళిపోవాలనుకున్నాడు సిట్టింగ్ బుల్. తన వాళ్లను తీసుకొని ఎల్లోస్టోన్ వద్దవున్న వేట మైదానాలవైపు తరలిపోయాడు. మూన్ ఆఫ్ ఫాలింగ్ లీవ్స్ (రుతువు) లో దున్నల కోసం వెళ్ళిన గాల్జ్‌కు ఎల్లోస్టోన్ కంట్రీలో ప్రయాణిస్తున్న ఆర్మీ వ్యాగన్ ఒకటి కనిపించింది. కొత్తగా నిర్మిస్తున్న ఫోర్టుకు, సప్లైయిలు తీసికెళుతున్నారు సైనికులు (టంగ్ రివర్, ఎల్లోస్టోన్‌ను కలిసే చోట,

"దారిలో, అనేకమంది వృద్ధులూ, పన్నెండుమంది పిల్లలూ చలికి గడ్డకట్టుకుపోయి మరణించారు. గత్యంతరం లేక, కొన్ని గుర్రాల నుండి, పొట్టలోని పేగులూ, ఇతర అవయవాలు తీసి పిల్లల్ని అందులో పడుకోబెట్టి చలి నుండి రక్షించారు. వృద్ధులు కాళ్లూ, చేతులూ లోపల పెట్టుకొని రాత్రి గడిపారు. మంచులో మూడు రోజులు అలా ప్రయాణం కొనసాగింది. కాళ్లకూ, చేతులకూ నెత్తురు అట్టలు కట్టింది."



లిటిల్ బిగ్‌హార్న్‌లో మరణించిన కెప్టెన్ మైల్స్ కియోగ్ స్మారకార్థం నిర్మిస్తున్నారది).

గ్లెన్‌డైవ్ క్రీక్ వద్ద వ్యాగన్ మీద దాడి చేసి అరవై కంచరగాడిదలను స్వాధీనం చేసుకున్నాడు గాల్. ఈ విషయం తెలిసి, తన వద్ద వున్న ఒక సంకరజాతిని (అమెరికన్ - ఇండియన్) అనుచరుడు జానీ బ్రిగీర్‌తో ఆర్మీ కమాండర్ కోసం దేశం పంపాడు సిట్టింగ్ బుల్. బ్రిగీర్‌కు రాయటం తెలుసు.

"మీరిక్కడ రోడ్లు వేసి మమ్మల్ని భయపెడుతున్నారు. దున్నలూ, దుప్పులూ పారిపోతున్నాయి. తక్షణం మీరీ ప్రాంతం ఖాళీ చెయ్యకపోతే పోరాటం తప్పదు. మీ మేలు కోరి, మిత్రుడిగా ఈ సలహా ఇస్తున్నాను"

- సిట్టింగ్ బుల్

సందేశం అందుకున్న కల్నల్ ఎల్వెల్ ఓటిస్, సిట్టింగ్ బుల్‌కు తన జవాబు తెలియచేశాడు "ఫోర్డ్ కియోగ్ కోసం వేస్తున్న రోడ్డు ఇది. ఇంకా అనేక వందల మంది సైనికులు వస్తున్నారు. యుద్ధం చెయ్యాలని వుబలాటంగా వుంటే, మేమూ సిద్ధమే".

సిట్టింగ్‌బుల్‌కు యుద్ధం చెయ్యాలని లేదు. తననూ, తన వాళ్లనూ స్వేచ్ఛగా తిరగనిస్తే చాలు. తెల్లజెండాతో ఒక యోధుణ్ణి పంపి చర్చలు చెయ్యమన్నాడు. అయితే అప్పటికే, నెల్సన్‌మైల్స్ కొత్త కల్నల్‌గా బాధ్యతలు స్వీకరించాడు. సిట్టింగ్ బుల్ కోసం చాలా కాలంగా వెదుకుతున్నాడతడు. వెంటనే చర్చలకు అంగీక రించాడు.

సైనికులు వరస ఒకటీ, యోధుల వరుస ఒకటీ ఎదురెదురుగా నిలబడ్డాయి. రెంటి మధ్య అక్టోబర్ 22 నాడు కలుసుకున్నారిద్దరూ. చెరోవైపు అయిదుగురు సహాయకులున్నారు. మంచు కురుస్తున్నది. బాగా చలిగా వుంది. ఎలుగుబంటి తోలుతో కుట్టిన లాంగ్ కోటు తొడుక్కున్నాడు మైల్స్. ఆ క్షణం నుండీ ఇండియన్లకతడు 'బేర్ కోట్'(పేరు).

ప్రారంభ వుపన్యాసాలు లేవు. స్నేహచిహ్నంగా పైప్ పీల్చటం లేదు. బ్రిగేర్ దుబాసీగా వ్యవహరించాడు."మేమంటేనే నీ కిష్టం లేదు. ఏ పని చేసినా వ్యతిరేకిస్తావు" అంటూ సిట్టింగ్ బుల్‌ను నిందించాడు మైల్స్. ఇష్టంలేని మాట నిజమే కాని శతృత్వం కూడా లేదన్నాడు సిట్టింగ్‌బుల్. "మా మానాన మమ్మల్ని బతకనివ్వండి. ఎల్లోస్టోన్‌లో నీకేం పని?" అంటూ ప్రశ్నించాడు మైల్స్. ఇండియన్లు ఇక్కడికి ఎందుకొచ్చారో తెలుసు. అంత మూర్ఖమైన ప్రశ్నకు కూడా ఓపికగా, మర్యాదగా సమాధానమిచ్చాడు సిట్టింగ్‌బుల్. "వేటకోసం మాంసం ఆహారంగా, తోళ్లు దుస్తులుగా వాడుకుంటాం. హంక్‌పాపాల కోసం రిజర్వేషన్ ఏర్పాటు చేశాంగా. అక్కడుండండి" మైల్స్‌ను పట్టించుకోలేదు. సిట్టింగ్‌బుల్, "ఈ శీతాకాలం బ్లాక్‌హిల్స్‌లో గడుపుతాం" చర్చల్లో ఏ నిర్ణయం జరగలేదు. మళ్లీ సమావేశం కావటానికి అంగీకరించారు.

ఆ తర్వాత, అనేకసార్లు కలిసినా, ఇరుపక్షాల మధ్య అసమ్మతి మరింత పెరిగింది. యుద్ధం మొదలు పెట్టింది తాను కాదు. ఇప్పటికైనా, సైనికులు తమ ప్రాంతంలోని ఫోర్టులు వదిలి పెట్టి పోతే, అన్ని సమస్యలూ శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చునన్నాడు సిట్టింగ్‌బుల్. సియోలందరూ రిజర్వేషన్లకు చేరుకున్నదాకా శాంతి నెలకొనదన్నాడు బేర్‌కోట్. "నేను ఇండియన్‌ను. ఏజెన్సీ ఇండియన్‌ను కాదు" కోపంతో వూగిపోయాడు సిట్టింగ్ బుల్. సమావేశం అర్థాంతరంగా ముగిసింది. బేర్‌కోట్ సైనికులు దాడి చేసే ప్రమాదముందని గ్రహించిన సిట్టింగ్‌బుల్, అనుచరుల్ని తలోదిశగా పారిపొమ్మన్నాడు. అనుకున్నట్టుగానే తెల్లవాళ్ళు కాల్పులు ప్రారంభించారు. హంక్‌పాపాలు చెట్ల చాటున, బండలమాటున నక్కటంతో గండం గడిచింది.

ఇండియన్లు జంతువులను వేటాడినట్టే, తెల్లవాళ్ళు ఇండియన్లను వేటాడుతున్నారు. కనిపించిన వాళ్లను కనిపించినట్టే కాల్చేస్తున్నారు. జనరల్ క్రూక్ తన అన్వేషణ తీవ్రతరం చేశాడు. క్రేజీహార్స్‌ను ఎలాగైనా సజీవంగా పట్టుకోవాలి. ఇన్‌ఫాంట్రీ, (పదాతి దళం), కెవల్రీ (అశ్వికదళం), ఆర్టిలరీ (ఫిరంగి దళం)లను సమీకరించి, కొత్త వ్యూహంతో ఇండియన్లను తుడిచిపెట్టటానికి నిశ్చయించుకున్నాడు. 168 వ్యాగన్ల నిండా ఆహారం, 400 కంచర గాడిదల మీద ఆయుధ సామాగ్రి తీసుకొని దండయాత్రకు బయల్దేరాడు.

పిచ్చెక్కిన ఎలుగుబంట్ల లాగ, సైనికులు, పౌడర్ రివర్ కంట్రీలో కనిపించిన ఇండియన్లందర్నీ విచక్షణారహితంగా చీల్చి, చిత్ర హింసలు పెట్టి చంపారు.

అయితే, వాళ్లు ప్రత్యేకంగా వెదుకుతున్నది క్రేజీహార్స్ కోసం మొదట ఒక షెయెనీ గ్రామంలో డల్‌నైఫ్ ఆవాసం కనిపించింది. ఈ షెయెనీలకు లిటిల్ బిగ్‌హార్న్ యుద్ధంతో సంబంధంలేదు. ఆహారం కొరత ఏర్పడటం వల్ల, రెడ్‌క్లౌడ్ ఏజెన్సీ వదిలి ఇక్కడికి వచ్చారు (యుద్ధం తర్వాత, ఇండియన్ల మీది కోపంతో, రిజర్వేషన్లలో వున్న వాళ్లక్కూడా ఆ రేషన్లు నిలిపేశారు సైనికాధికారులు). డల్‌నైఫ్ వుంటున్న ఈ 150 టెపీల మీదికీ మెకెంజీని పంపాడు క్రూక్.

అది "డీర్ రట్టింగ్ మూన్" (రుతువు). చలి తీవ్రంగా వుంది. మంచు అడుగుల కొద్దీ పేరుకుపోయింది. రహస్యంగా సైనికులను తీసుకుని వచ్చాడు మెకంజీ. తెల్లవారక ముందే దాడి ప్రారంభమైంది. మొదట సియోల నుండి మెకంజీ అపహరించిన గుర్రాలెక్కి పానీ కిరాయి మూకలు ఎటాక్ చేశాయి. గాఢనిద్రలో వున్నప్పుడే చాలా మందిని చంపేశారు. భయపడి, ఎముకలు గడ్డ కట్టే చలిలో బయటికి పరిగెత్తిన వాళ్లను సైనికులు వదిలిపెట్టలేదు.

అనేకమంది అత్యుత్తమ షెయెనీ వీరులు ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే హతులయ్యారు. డల్‌నైఫ్ పెద్ద కుమారుడు కూడా మృతుల్లో ఒకడు. లోయ చివర వున్న సురక్షిత స్థలానికి చేరుకున్న డల్‌నైఫ్, లిటిల్‌వూల్ఫ్ యుద్ధం కొనసాగించటానికి ప్రయత్నించారు గాని సరిపడినంత మందుగుండు సామాగ్రి లేదు. లిటిల్ వూల్ఫ్‌కు ఏడు బుల్లెట్లు తగిలాయి. అయినా, డల్‌నైఫ్, స్త్రీలు, పిల్లలతో కలిసి లిటిల్ బిగ్‌హార్న్ వైపు పరిగెత్తాడు. టెపీలన్నీ తగలబెట్టాడు మెకంజీ. ఆ తర్వాత, గుర్రాలను ఒక చోటికి చేర్చి తనకు సైని కుల చేత షూట్ చేయించాడు. అతని కిష్ మైన వినోదమిది. పాలో డ్యూరో కాన్యాన్(లోయ) వద్ద కొమాంచీలు, కియోవాల గుర్రాలను కూడా ఇలాగే కాల్చేశారు.

సైనికుల రాక్షసక్రీడ నుండి రక్షించుకోవాలన్న అన్ని తెగల ఇండియన్లకూ ఒకే సురక్షిత ప్రదేశం కనిపించింది. అదే వాళ్ల చివరి ఆశ. డల్‌నైఫ్ షెయెనీలు, టూ మూన్ షెయెనీలు, ఒకరికి తెలియకుండా ఒకరు బాక్స్ ఎల్డర్ క్రీక్ చేరుకున్నారు. అది క్రేజీహార్స్ గ్రామం. చలి ఎము కలు కొరికేస్తున్నది. గుర్రాలు లేవు. కప్పు కోవటానికి తోళ్లు లేవు. బ్లాంకెట్లూ, దుస్తులూ లేవు.

దారిలో, అనేకమంది వృద్ధులూ, పన్నెండుమంది పిల్లలూ చలికి గడ్డకట్టుకుపోయి మరణించారు. గత్యంతరం లేక, కొన్ని గుర్రాల పొట్టలోని పేగులూ, ఇతర అవయవాలు తీసి పిల్లల్ని అందులో పడుకోబెట్టి చలి నుండి రక్షించారు. వృద్ధులు కాళ్లూ, చేతులూ లోపల పెట్టుకొని రాత్రి గడిపారు. మంచులో మూడు రోజులు అలా ప్రయాణం కొనసాగింది. కాళ్లకూ, చేతులకూ నెత్తురు అట్టలు కట్టింది. నడిచిన దారంతా, తెల్లటి మంచు మీద ఎర్రటి పాదముద్రలు శత్రువుకు దారి చూపించాయి.

ఇంకా వుంది....

మనసులోంచి పాట పుట్టాలి

చందు

వేటూరి గారిని మించిన రచయిత లేరనే చెబుతాను. పాటను అలవోకగా రాస్తారు. అసలు అలాగే రాయాలి. పిల్ల తెమ్మెరకు ఆకులు ఎలా కదులుతాయో... పాట కూడా అంతే తేలికగా, కష్టపడకుండా రాయాలి. ప్రయోగాల కోసం బుర్ర బద్దలు కొట్టుకోకూడదు. పాటల్లో బుద్ధిని ఎక్కువ యూజ్ చేయకూడదు. మనసు పెట్టి రాయాలి. మనసు లోంచి పాట పుట్టాలి.


గేయ రచయిత వనమాలి చెప్తోన్న కబుర్లు....

జర్నలిస్టుగా సంగీత దర్శకుడు కె.ఎం. రాధాకృష్ణన్‌ను ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు... మీకు ఏ మ్యూజిక్ డైరెక్టరంటే ఇష్టమని అడిగాను. 'ఇళయరాజా అంటే అభిమానం. ఎందుకంటే... ఆయన స్వరకల్పనలో పాట క్లియర్‌గా వినబడుతుంది' అని చెప్పి 'కనులకే తెలియని కలలు కన్నాలే...' అని ఇళయరాజా స్వరపరచిన పాట పాడారు. ఈ పాట ఎవర్రాశారండి... అని అడిగా. ఎవరో 'వనమాలి' అట అన్నారు. ఆయన ఎవరో తెలుసా? అనడిగా. తెలీదన్నారు. ఆ 'వనమాలి' నేనే అని చెప్పా. మీరు మణిగోపాల్ కదా అన్నారు. రెండూ నేనని చెప్పేసరికి షాక్ అయి... 'ఇంత మంచి పాట రాశారు. మరి ఈ ప్రొఫెషన్‌ను సీరియస్‌గా తీసుకోవచ్చుగా' అని సలహా ఇచ్చారు. అప్పట్నుంచీ తన ప్రతి సినిమాలో ఒక పాట రాయిస్తున్నారు. అలా 'చందమామ' చిత్రం కోసం కృష్ణవంశీగారికి పరిచయం చేశారు. రిపోర్టర్‌గా నేనాయనకి బాగా తెలిసినా... రైటర్‌గా తెలీదు. 'నువ్వా మణిగోపాల్! వనమాలి అంటే ఎవరో అనుకున్నాను' అని ఆశ్చర్యపోయారు. అప్పటికే వేరే వాళ్ళు ఐదు పాటలు రాసేశారు. ఒక్క పాటకు మాత్రం రాధాకృష్ణన్ ఎన్ని ట్యూన్స్ వినిపించినా కృష్ణవంశీగారికి నచ్చలేదు. దీంతో 'ముందు పాట రాయండి తర్వాత మ్యూజిక్ కంపోజ్ చేయొచ్చు' అన్నారు. 'చెంగు... చెంగు... చెంగుమంటూ తుళ్ళుతున్న తుంగభద్ర... చెంగులాంటి పల్లెటూరు చెన్నకేశవా...' అని రాశాను. కృష్ణవంశీగారికి బాగా నచ్చింది.

రెండూ కష్టమే...

ట్యూన్‌కు పాట రాయడం... ట్యూన్ లేకుండా పాట రాయడం... రెండూ కష్టమే. ట్యూన్ ఇస్తే రాయడం ఎందుకు కష్టమంటే... వాళ్ళు చెప్పిన సిట్యువేషన్ దాట కూడదు. మరోవైపు ఫీలింగ్ మిస్ కాకూడదు. ఒక మాట ఎక్కువ చెప్పడానికి వీలుండదు. కారు వెళ్ళే దారి మాత్రమే ఉంటే చచ్చినట్లు అందులోనే వెళ్ళాలి. బస్సులో వెళ్ళడానికి వీలుండదు. స్వేచ్ఛగా రాయలేని పరిస్థితి. ట్యూన్ లేకుండా రాయాలంటే... అది ఇంకో రకమైన కష్టం. ఎంత రాయాలో తెలీదు. ట్యూన్ లేకపోతే ఎంతైనా రాయొచ్చు. చాట భారతం రాయొచ్చు. దీంతో సాగ తీత ఎక్కువైపోతుంది. ట్యూన్ చేసినప్పుడు సరిగ్గా ఇమడటం లేదని రాసిన ఒక మాట తీసేసి మరోటి వేయమంటారు. ట్యూన్ ఇచ్చినప్పుడు స్ట్రక్చర్ తెలుస్తుంది. ట్యూన్ ఇవ్వకపోతే స్ట్రక్చర్ తెలీదు. నవలకు, కథకు ఎలాంటి తేడా ఉందో ఇక్కడా అంతేవుంది. నవల మన ఇష్టం వచ్చినంత రాయొచ్చు. ఒక సీన్‌ను పేజీలకు పేజీలు రాయొచ్చు. కథను ఆరు, పది పేజీల్లో ముగించాలి. కథ రాయడం కష్టం. నవల రాయడం తేలిక. ట్యూన్‌కి రాయడమే కథ రాయడం. ట్యూన్ లేకుండా రాయడం నవల రాయడం. ఎందులో ఉండాల్సిన సాధకబాధకాలు అందులో ఉన్నాయి. మొత్తానికి రెండూ కష్టమే.

ఏకాగ్రత అంతా ట్యూన్ పైనే...

డబ్బింగ్ రచయితకు ఇరు భాషల్లోనూ పట్టుండాలి. ఎందుకంటే మూల రచయిత ఏ భావంతో రాశాడో తెలుస్తుంది. ప్రతి భాషకూ ప్రాంతీయత(నేటివిటి) ఉంటుంది. ఒక స్వరూపం ఉంటుంది. ప్రత్యేక జాతీయాలుంటాయి. నుడికారాలుంటాయి. తమిళంలో 'నెరుపు నా వాయి సుడుమా' అన్న సామెత ఉంది. 'నిప్పంటే నోరు కాల్తుందా' అన్నది దీని అర్థం. మాతృకలోది ఉన్నది ఉన్నట్లుగా దించేస్తే... ఎంత కృత్రిమంగా ఉందో చూడండి. ఏ ఉద్దేశంతో ఈ సామెతను ఉపయోగించారన్న సంగతి తెలిస్తే, నేను నా భాషలో అనువదించుకుంటా.

అనువదించేటప్పుడు... అతనేం చెప్పాడనే దానికన్నా, ట్యూన్ మీదే ఏకాగ్రత పెడతాను. నేనెంత కొత్తగా చెప్పగలననే దాని గురించే ఆలోచిస్తా. 'దేవా' చిత్ర మాతృకలో ఓ పాట ఉంది. 'ఆయిరం జన్నల్ వీడు...ఇది అన్బువాడు వీడు...' 'ఆయిరం జన్నల్ వీడు' అంటే 'వెయ్యి కిటికీలున్న ఇల్లు ఇది'. 'ఇది అన్బువాడు వీడు' అంటే 'ఇది ప్రేమ నడయాడే ఇల్లు'. ఉన్నది ఉన్నట్లుగా 'వెయ్యి కిటికీలున్న ఇల్లు...' అని రాసేస్తే ఎంత ఛండాలంగా ఉంటుంది. 'దేవుడు మలచిన ఇల్లు... ఇల మీది వాన ఇల్లు...' అని రాశాను. 'వెయ్యి కిటికీల ఇల్లు' అంటే అంతా ఓపెన్‌గా, స్వచ్ఛంగా ఉంటుందని అర్థం. ఆ అర్థం వచ్చేలా రాయడానికి ప్రయత్నించాను.

బుద్ధిని ఎక్కువ ఉపయోగించకూడదు

మీకిష్టమైన రచయిత అంటే... వేటూరి గారిని మించిన రచయిత లేరనే చెబుతాను. పాటను అలవోకగా రాస్తారు. అసలు అలాగే రాయాలి. పిల్ల తెమ్మెరకు ఆకులు ఎలా కదులుతాయో... పాట కూడా అంతే తేలికగా, కష్టపడకుండా రాయాలి. ప్రయోగాల కోసం బుర్ర బద్దలు కొట్టుకోకూడదు. పాటల్లో బుద్ధిని ఎక్కువ యూజ్ చేయకూడదు. మనసు పెట్టి రాయాలి. మనసులోంచి పాట పుట్టాలి.

అవినాభావ సంబంధమేమో...!

వేటూరిగారికీ నాకూ అవినాభావ సంబంధం ఉందేమో అనిపిస్తోంది. నా తొలి చిత్రం 'టైం', 'నోట్‌బుక్'లో ఆయనొక పాట రాస్తే, నేను ఐదు పాటలు రాశా. 'హ్యాపీ డేస్'లో ఆయనొకటి రాస్తే నేను నాలుగు రాశా. 'మనసు పలికే మౌనరాగం'లో ఆయన ఐదు రాస్తే, నేనొకటి రాశా. ఆశ్చర్యంగా అనిపిస్తోంది. అలాగే... నేను పాటలు రాసిన చిత్రాల్లో నా అభిమాన రచయిత చేయి కూడా ఉన్నందుకు ఆనందంగా ఉంది. ప్రస్తుతం శేఖర్ కమ్ముల నిర్మాతగా ఆయన స్నేహితుని దర్శకత్వంలో 'ఆవకాయ బిర్యాని', 'భలే దొంగలు' 'ఆలయం', 'అంకిత్, పల్లవి అండ్ ఫ్రెండ్స్', చంద్రశేఖర్ ఏలేటి, వి.యన్. ఆదిత్య దర్శకత్వ చిత్రాలకు రాస్తున్నాను.

కలిసి రావడంలేదు

నేను ఏ పని చేసినా కలిసి రావటం లేదు. నాకు అదృష్టం లేదు. కష్టపడినా ప్రయోజనం ఏమీ లేదు. చాలా భయంగా ఉంటుంది. సలహా ఇవ్వగలరు?

జైరాజ్, హైదరాబాద్.

మీలో ప్రయత్న లోపం స్పష్టంగా కనిపిస్తుంది. మీరు చేసే పని గురించి ఒక ప్రణాళిక రూపొందించుకోవటం వలన మీ సమయం వృధా కాదు. ప్రతి రోజు లేచిన వెంటనే ఆ రోజు చెయ్యాల్సిన పనులను చూచుకోండి. రాత్రి పడుకునే ముందు మీరు చేసిన పనులను టిక్ పెట్టుకోండి. ముందు తక్షణం చెయ్యగలిగిన పనులను చేసిన తరువాత మిగిలిన పనులను చూసుకోండి. వాయిదా వేయవద్దు. సమయానికి తగిన విధంగా పనులను విభజించి పూర్తి చేయండి. ఎదుట వారు చెప్పే సూచనలు, సలహాలు ఉపయోగపడే వాటిని పాటించండి. ఇతరుల సహాయంతో చక్కగా ప్లాన్ చేసుకొని పని చేయండి. మీ జీవితం మీదే. దానిని మీరు అనుకున్న విధంగా, ఆనందంగా మార్చుకునే ఛాయిస్ మీదే. అదృష్టం, దురదృష్టం మీరు అలవరుచుకునే జీవన శైలి, ఆలోచన విధానం నుండి ఏర్పడతాయి. మీకు జరిగిన మంచి గురించి ఆలోచిస్తే మంచి ఫలితాలను పొందగలుగుతారు. చక్కని జీవితాన్ని స్వంతం చేసుకోవాలంటే పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోండి.

ఇతరులతో మెలగడం ఎలా...

మా పాప హాస్టల్లో ఉండి చదువుకొంటుంది. మంచి మార్కులే వస్తాయి. కాని ఎవరిని లెక్కచేయదు. ఎలా మెలగాలి? ఎలా ప్రవర్తించాలో తెలియదు. సలహా ఇవ్వగలరు?

కవిత, చిల్లంగి.

నేటి విద్యా వ్యవస్థ పిల్లలకు విజ్ఞానాన్ని, సమాచారాన్ని అందిస్తుందే తప్ప విలువలు నేర్పడం లేదు. పాపని హాస్టల్లో ఉంచి చదివించడం ద్వారా తల్లిదండ్రుల వాత్సల్యానికి దూరం అవుతుంది. సంస్కృతికి విలువలకు దూరంగా ఉన్న పిల్లలు మంచి సంపాదనాపరులు అవుతున్నారు తప్ప మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోలేక పోతున్నారు. మీ పాప సెలవులకు వచ్చినప్పుడు బంధువుల ఇళ్లకు తీసుకెళ్లండి. ఫంక్షన్స్ వున్నప్పుడు అందరూ కలిసి వెళ్లండి.

మీ కుటుంబ సంస్కృతి గురించి తెలియజెప్పండి. అవసరమైతే కౌన్సిలింగ్ సైకాలజిస్టుని కలవండి. తల్లిదండ్రులుగా మీరు పిల్లల పట్ల తగిన శ్రద్ధ వహిస్తే వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చు. ఒక స్నేహితురాలిగా మెలగండి. ప్రతి దానికి “వద్దు. చెయ్యొద్దు. నా మాట విను. నేను చెప్పినట్లే చెయ్యి” అని అనకండి. కొన్ని విషయాలలో తనకు అనుకూలంగా స్పందించండి.

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

ఎప్పుడూ పని... పని...

నేను ఎప్పుడూ పని చేస్తూ వుంటాను. రెండో ధ్యాస లేకుండా పని చేస్తాను. దీనివల్ల ఇబ్బందులు వస్తున్నాయి. సలహా చెప్పగలరు?

కోమలి, వినుకొండ.

ఏ ధ్యాస లేకుండా పని చేస్తూ ఉండటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలుగుతుంది. శరీరంలో శక్తి లేకపోవడం, ఆకలి, నిద్ర లేక పోవటం, అల్సర్, బి.పి. తలనొప్పి, థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మానసికంగా దిగులు, ఒత్తిడి అతికోపం, స్పందనలు లేకపోవడం, లేదా అతిగా స్పందించటం ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. మీరు ఒంటరిగా పని చేయకండి. మీ కుటుంబ సభ్యుల సహకారం తీసుకోండి. బిజీగా ఉన్నప్పుడు ఎవరైనా పని అప్పగిస్తే 'నో' అని చెప్పండి. అలా చెప్పటం వల్ల కొంత వరకు ఒత్తిడి తగ్గించుకోవచ్చు. ఇష్టమైన వ్యక్తులకు జోక్స్ చెప్పండి. వినండి. కుటుంబ వ్యక్తులతో కలసి ఫంక్షన్స్‌కి వెళ్లడం, విహారయాత్రలకు, పార్కులకు వెళ్లండి. ప్రణాళిక ప్రకారం పని చేసుకోండి. సమయానికి, ఆహారం, నిద్ర ఉండాలి. పనికి పనికి మధ్య 5 నుంచి 10 నిమిషాలు రిలాక్స్‌గా ఉండండి. అప్పుడు మరింత ఉత్సాహంగా పని చెయ్యగలుగుతారు.



బాలనేస్తాలు

బుడగలు చేసేద్దాం



హాయ్ నేస్తాలూ! మీలో కొందరికి సెలవులు ఇచ్చేసినట్టున్నారుగా. మరైతే బోలెడంత ఎంజాయ్ చేయొచ్చు. మరి స్కూళ్లకు వెళ్లే పని వుండదుకదా. అందుకే ఇక నుంచి బోలెడన్ని సంగతులు చెప్పకోవచ్చు. బోలెడన్ని తమాషాలు నేర్చుకోవచ్చు. ఇంకా చాలా చాలా వున్నాయిలే. ఈ వారం మీకోసం బుడగలు చేయడం ఎలాగో చెప్పాలనుకుంటున్నాం. మరి రెడీనా!

ఏమేం కావాలంటే... సర్ఫ్ - అర స్పూను, నీళ్లు- కప్పు, వైరు ముక్క

ఎలా చేయాలంటే... ముందుగా బొమ్మలో చూపించినట్టు వైరు ముక్కను తీసుకోండి. దాన్ని వంచి లూపు మాదిరిగా చేయండి. తర్వాత కప్పు నీళ్లల్లో సర్ఫ్ వేసి బాగా కలపండి. అంతే! అందులో వైరుతో చేసిన లూప్‌ను ఒకసారి ముంచండి. నోటి దగ్గర పెట్టుకుని లూప్‌లోకి గాలి ఊదండి. ఇంద్రధనసుల్లోని రంగులను నింపుకున్న బుడగలు అలా అలా గాలిలో తేలుతూ వెళ్లిపోతాయి. పొరపాటున బుడగలు రాలేదనుకోండి. ఏమాత్రం దిగులుపడకుండా లూపుని సబ్బు నీళ్లలో ముంచి మళ్లీ మళ్లీ ప్రయత్నించండి. బుడగలు అవే వచ్చేస్తాయి. ఓకేనా!

ఆ ఆరు జంతువులు ఏవోచ్!

హాలో చిన్నారులూ... ఇక్కడ ఓ పేద్ద ఏనుగు వుందికదా. ఇంకా అక్కడ మనకు బాగా పరిచయం వున్న జంతువులు ఆకారాలు కనిపిస్తున్నట్టు అనిపిస్తోందికదూ. ఆ...అవి మొత్తం ఆరు జంతువులు. అవేంటో చెప్పాల్సింది మీరే. మరి ఆలస్యం ఎందుకంట?

([illegible])



అందాకా వెళ్లేదెలాగో...

నేస్తాలూ...మీరు కప్పలను రోజూ చూస్తుంటారా! లేదా! ఔన్లే. పల్లెటూళ్లలో వారికైతే నిత్యం కనిపిస్తాయి. పట్టణాల్లో వుండేవారికి అది సాధ్యం కాదుకదా. అసలు విషయానికి వచ్చేద్దాం. కప్పకు కీటకాలంటే చాలా ఇష్టం కదా. ఇదిగో ఈ కప్ప బొమ్మలో బోలెడన్ని గజిబిజి గీతలున్నాయి. వాటి బయట ఒక నిజమైన కప్ప వుంది. మరో మూలన దాని ఆహారం రెడీగా వుంది. కప్పకేమో ఆకలిగా వుంది. ఇంతకీ కప్ప అక్కడికి చేరేదెలాగో...



చుక్కలు కలిపితే...



విసనకర్ర కావాలా!



నేస్తాలూ...ఇప్పడేదో అకాల వర్షాలు పడుతున్నాయికానీ...ఇది వేసవి కాలం. అదరగొట్టే ఎండలు కాస్తాయి. అందుకే మనం ముందు జాగ్రత్తగా పేపర్‌తో విససకర్ర చేయడం ఎలాగో నేర్చుకుందాం. మీరు ఎంచక్కా సొంతగా ఒక విసనకర్ర తయారేచేసి మీ బామ్మకో, తాతయ్యకో ఇచ్చారనుకోండి. వాళ్లు ఎంతో సంతోషిస్తారు. మరి మొదలెట్టేద్దామా!

ఏమేం కావాలంటే....

పేపర్, చీపురుపుల్ల, గమ్, రంగులు.

ఎలా చేయాలంటే...

ముందుగా పేపర్‌ను బొమ్మలో చూపించినట్టు మడవండి. అంతా మడవడం అయ్యాక దాన్ని మధ్యకు మడవండి. ఇప్పడు మధ్యలో వున్న రెండు పేపరు చివళ్లను గమ్‌తో అతికించండి. బాగా ఆరేవరకు ఆగండి. తర్వాత రెండు చీపురు పుల్లలు తీసుకోండి. ఇప్పడు పేపరుకు మరో చివర వుంది కదా. అక్కడ ఒక్కోవైపు ఒక్కో చీపురు పుల్లను గమ్‌తో అతికించండి. అంతే విసనకర్ర రెడీ. ఇంక చివరిగా చక్కటి రంగులతో డిజైన్ వేస్తే విసనకర్ర అదిరిపోతుంది. మరి చేసి మీ బామ్మకు ప్రెజెంట్ చేస్తారుగా...

నీడ బొమ్మలు

హాయ్ పిడుగులూ... ఏంటి అలా చూస్తున్నారు? నీడతో బొమ్మలేంటా అనా! అబ్బో..ఇది ఈపాటికి మీకూ తెలిసి వుండాలి. ఇంకా తెలీలేదూ అంటే... మాకేదో అనుమానంగా వుంది. సరేగాని...ఇదిగో ఈ బొమ్మల్లో ఎలాగైతే చేతివేళ్లను పెట్టారో అలాగే మీరూ పెట్టి చూడండి. ఎక్కడంటే అక్కడకాదు. లైటు వెలుతురులో... గోడ పక్కన. అప్పడు మీ చేతి వేళ్ల నీడ గోడమీద పడుతుంది. మరైతే ఇదిగో ఇక్కడ వున్న నాలుగు బొమ్మల్లో మీకు ఏమేం జంతువులు కనిపించాయో చెప్పండి. తెలీకపోతే మాత్రం మా సమాధానం చూడండే.

(జవాబు: ఎగిరేపక్షి, బుల్‌డాగ్, ఒంటె, మేక)



సిహెచ్. అజయ్ కుమార్,
9వ తరగతి,
మధు విద్యాలయం,
వైరా, ఖమ్మం

తోట లీలా కృష్ణవంశీ,
9వ తరగతి,
మధు విద్యాలయం,
వైరా, ఖమ్మం.



కె. మౌనిక
8వ తరగతి,
శ్రీ సరస్వతి విద్యాలయం, రాజాం,
శ్రీకాకుళం.

సిహెచ్. అలేఖ్య
8వ తరగతి,
జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,
జులూర్‌పాడ్.

అట్టమీది కథ

పుస్తక ప్రపంచం

డా॥ కాకర్లమూడి విజయ్



పుస్తకం లేని ప్రపంచాన్ని ఊహించగలమా! చాలా కష్టం కదూ! గృహిణి పద్దులు రాయాలన్నా.... చిన్నారులు అక్షరాలు నేర్వాలన్నా... ఉన్నత చదువులు చదవాలన్నా... పుస్తకం కావాల్సిందే. ఈ నెల 23వ తేదీన ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని జరుపుకోబోతున్న సందర్భంగా... ఒక్కసారి ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్దాం. అసలు పేపర్ ఎలా ఎప్పుడు పుట్టింది? రాత ఎప్పుడు, ఎలా మొదలైంది! అచ్చు పుస్తకాన్ని ఎవరు ఎప్పుడు రూపొందించారు? వంటి ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం....

మానవుడి పరిణామక్రమంలో భాష చాలా కీలకమైన మలుపు. కానీ ఆ మలుపు ఎప్పుడు తిరిగిందో మాత్రం కచ్చితంగా చెప్పగల ఆధారాలు లేవు. మొత్తానికి భాష వచ్చింది. కానీ మానవుడి ఆలోచనలు, ఊహలు, కలలు, ఉద్వేగాలు, చాకలి పద్దులు పొందుపర్చుకోవడానికి 'రాత' అవసరమైంది. ఆ రాతే మన కథను చరిత్ర పుటల్లో నిలిపింది. మన గతాన్ని భావి తరాల కొరకు నిక్షిప్తపరిచింది. ఆదిమానవుడి రాతి గుహలలో అది ముతక గీతే కావచ్చు, ఈజిప్షియన్ల బొమ్మల రాతే కావచ్చు, ఆంధ్రుల తాళపత్రాలపై గంటపు చేత కావచ్చు. మాట్లాడే భాష కన్నా రాసిన భాష పదికాలాల పాటు నిలిచి ఉంటుందన్నది ఇంత కాలమూ మనం గ్రహించిన సత్యం.

అక్షరాలు పుట్టాయిలా....

జంతువుల్ని చితగ్గొట్టే రాతి గదలు, చంపిన జంతువుల చర్మాన్ని తేలిగ్గా తీసి, మాంసాన్ని కోసే రాతి చాకులు రాతియుగం మానవుని తొలి ఆవిష్కరణలు. అవే పదునైన రాతి పనిముట్లు. అవే తొట్ట తొలి రాతి పనిముట్లు. లిఖిత చరిత్రకి తొలి మెట్లయ్యాయి. తన రోజువారీ వేటల్ని, వ్యవసాయ ప్రక్రియల్నీ సూచనప్రాయంగా గుర్తుంచుకోవడానికీ, తనకు తానే చూసుకోడానికీ పదును రాళ్ళే కుంచెలయ్యాయి. గుహ శిలలే కాగితాలయ్యాయి. ఆనాటి మానవులు చెక్కిన బొమ్మలే అక్షరాలు, పదాలు, వాక్యాలు. కాల ప్రవాహంలో ఎక్కడో బంకమన్ను ఉపయోగాన్ని కనుగొన్న మానవ మేధకు దానితో పాత్రలు చేయడమే కాక, లావు పలకలుగా చేసి, పచ్చిగా ఉన్నప్పుడే దానిపై 'లిఖించ' వచ్చని తట్టింది. దాంతో తమతో పాటు తీసుకుపోయే వీలున్న 'పత్రాలు' తయారయ్యాయి. అక్కడితో ఆగిందా? క్రీస్తు పూర్వం 8,500 సంవత్సరాల క్రితం నాటి వర్తకులు బంకమన్ను 'టోకెన్ల'ను తయారు చేసి, వాటిపై బొమ్మలను 'కోసి', మార్పిడి చేసుకున్న సరుకుల వివరాలను పద్దుగా ఉంచేవారు. పోను పోను బొమ్మలతో వివరాలు తక్కువై సూచనప్రాయంగా ఉండే బొమ్మల వంటి గీతాలొచ్చాయి. తరువాత తాము మాట్లాడే భాషకి అనుగుణంగా 'అక్షరాలు' వచ్చాయి. ఈ అక్షరాలు క్రీ.పూ.

బ్రహ్మీ లిపి

ఆధునిక భారత భాషల్లో దాదాపు 40కి పైగా భాషల మూలం బ్రహ్మీలిపి. అరమైక్, ఫొనీషియన్ లిపుల ఆధారంగా రూపొందిన బ్రహ్మీ లిపి దాదాపు క్రీపూ 500 ఏళ్ల క్రితం భారతదేశంలో ప్రవేశించింది. మరో కథనం ప్రకారం బ్రహ్మీ లిపి క్రీపూ. 200 సంవత్సరాల క్రితం సింధు, హరప్పల లిపిని అనుసరించి ఉంది. బ్రహ్మీ లిపిలో లిఖించబడ్డ ఆనవాళ్లు అశోక చక్రవర్తి రాయించిన శాసనాలు. ఇవి కీ.పూ. 270-232 మధ్యకాలం నాటివి.

అతి ప్రాముఖ్యం, ప్రాచుర్యం పొందిన సంస్కృతం, ప్రాకృతి భాషలకు కూడా బ్రహ్మీనే వాడేవాళ్లు. బెంగాలీ, దేవనాగరి, గుజరాతి, గుర్ముఖి, కన్నడం, ఖ్మేర్, మలయాళం, ఒరియా, సింహళీ, తమిళం, తెలుగు, టిబెటియన్ వంటి ముఖ్య భాషలన్నీ బ్రాహ్మీ నుండి పుట్టినవే.

కీ.శ॥ 11వ శతాబ్దంలో దేవనాగరి లేదా నాగరి లిపి బ్రాహ్మీలిపి నుండి జనించింది. సంస్కృతం రాయడానికే అన్నట్టుగా ఉద్భవించిన దేవనాగరి క్రమేపీ అన్ని భాషలకు మూలమైంది.

1700-1500లలో వచ్చాయని అంచనా. హిబ్రూ లిపి క్రీ.పూ. 600 సంవత్సరంలో ప్రాచుర్యంలోకి వస్తే, గ్రీకు లిపి క్రీ.పూ. 400 ప్రాంతంలో పుంజుకుంది. ఎడమ వైపు నుండి కుడి వైపుకు రాయడం ముందుగా గ్రీకు భాషతోనే ప్రారంభమైంది. ఆ తరువాత రోమన్ (లాటిన్) భాష రాయడానికొచ్చింది.

కలం.... కాగితం...

కాగితం, కలం అనే మన అవగాహన ఎప్పుడో గ్రీకులకు వచ్చింది. మైనం పూసిన ప్లేట్లపై పదునైన పరికరంతో రాయడం వాళ్ళు ప్రారంభించారు. ఆ పరికరాలు (కలం) లోహం, దంతం వంటి వాటితో తయారయ్యేవి. పలకలకి ఒక వైపున రాసి, రాసిన తలాలు ఎదురెదురుగా పెట్టి (పుస్తకం మూసినట్టు) తమ రాతను సంరక్షించుకునేవాళ్లు.

చైనీయులు ఇండియన్ ఇంక్ అనే సిరాని కనిపెట్టడమే కాక దానిని మెరుగు పరిచి స్థిరపరిచారు కూడా. దీపపు పొగలోని మసి, గాడిద చర్మం నుండి జిలాటిన్‌ను, కస్తూరి పరిమళాల్ని కలిపి తయారు చేసిన ఈ సిరాని తియెన్-చ్యూ అనే చైనా తత్వవేత్త కనిపెట్టాడు. రాతిపై లేదా బంకమన్ను పలకపై ఉబ్బెత్తుగా ఉన్న తలాలకి ఈ సిరాని పూసి తాము ఆ మన్నులోకి చెక్కిన అక్షరాలు బాగా కనిపించేటట్టు చేయడానికి వాడేవాళ్లు.

క్రీసుపూర్వం 2697లో కనిపెట్టిన ఇండియన్ ఇంకు క్రీపూ 1200 కల్లా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇతర సంస్కృతుల వాళ్లు రకరకాల పండ్లతోనూ, మొక్కలతోనూ, కొన్ని రకాల ఖనిజాలతోనూ ఇంకుని తయారు చేసి వాడటం ప్రారంభించారు.

క్రీస్తుపూర్వం 2000 ఏళ్ల క్రితం ఈజిప్షియన్లు వాడిన 'ప్రిస్సి పాపిరస్' బహుశా మనకు తెలిసిన అత్యంత ప్రాచీనమైన కాగితం. వాస్తవానికి కాగితం, సిరా సమాంతరంగా అభివృద్ధి చెందాయి. రోమన్లు వెదురు ముక్కలతో ముతక రకం పెన్నుని రూపొందించారు. వెదురు ఒక పక్క పాళీలాగా చెక్కి, సిరాలో ముంచి రాసేవాళ్లు.

క్రీస్తుశకం 400 నాటికి కాస్త మేలురకం సిరా తయారైంది. ఇనుము లవణాలు, జిగురు కలిసిన ఇంకు చేసే ప్రాథమిక విధానం ఇంకా అమలులోనే ఉంది. అప్పటి సిరా కాగితంపై రాయగానే నీలి నలుపు రంగులో ఉన్నా, క్రమంగా నల్లగా మారేది. కాలం గడుస్తున్న కొద్దీ రంగు వెలిసి, గోధుమ రంగులోకి మారుతుంది.

కలప గుజ్జుతో కాగితం క్రీశ. 105లో చైనాలో తయారైనా.... వారు రహస్యంగా ఉంచడంతో 600 ఏళ్ల తరువాత గానీ బయటి ప్రపంచానికి తెలియలేదు. యూరప్‌లో 14వ శతాబ్ది చివర్లో పేపరు మిల్లులు వచ్చే వరకూ కాగితపు వాడకం అక్కడ తక్కువగానే ఉండేది.

రాయడం ఎందుకు?

అసలు రాయవలసిన అవసరం ఎందుకు వచ్చింది అన్నదానిపై చాలా భిన్నమైన అభిప్రాయాలు నిపుణులలో ఉన్నాయి. యాభై శతాబ్దాలకు పూర్వం ప్రాచీన ప్రపంచంలో పట్టణాలు, నగరాలు పుట్టడం ప్రారంభించాయి. నగర జీవనం, దానితో పాటు వచ్చే సమస్యలు, పెరిగే వర్తక వ్యాపారాలు జీవితాన్ని సంక్లిష్టపరిచాయి. రోజూ పెరిగిపోతున్న వ్యాపార లావాదేవీలను, సమావేశ వివరాలను 'మాట వరస'కు గుర్తు పెట్టుకోవటం క్లిష్టతరమయ్యాయి. అందువల్ల ఆ వివరాలను పొందు పరచు కోవాలనుకోడం, తద్వారా వాటిని 'రాసుకోవడం' అవసరమయ్యాయి.

తొలి వ్యాపార రికార్డులు



కాగితం కథ

కాగితం -పేపర్. ఈ వస్తువు లేకుండా గడిచే రోజు ఈ ఆధునిక యుగంలో లేనేలేదు. పేపర్-లెస్ ఆఫీసులు ఇంకా కలగానే ఉన్నాయి. మానవులు రాయడం దాదాపు 5000 సంవత్సరాల క్రితం నుండే ప్రారంభించినా... తొలి నాళ్ల నుండీ కాగితం పైనే రాసేవాళ్లు కాదు. కాగితం రూపొందింది క్రీపూ. సుమారు 3500 సంవత్సరాల క్రితం ఈజిప్టులో. పాపిరస్ అనబడే మొక్క ఆకులను నలగకొట్టి, దాన్ని కాగితంలా వాడేవాళ్లు. పాపిరస్ నుండే పేపర్ అనే పదం వచ్చింది.

ఈ తరహా కాగితాన్ని ఈజిప్షియన్లు గ్రీకు, రోమ్ దేశాలకు విక్రయించేవాళ్లు. క్రీపూ. 3వ శతాబ్దంలో అలెగ్జాండ్రియాలో గ్రంథాలయం నెలకొల్పేసరికి పాపిరస్ మొక్కలపై ఒత్తిడి పెరిగింది. ఆ క్రమంలో గొర్రెలు, దూడల చర్మాన్ని నునుపుగా చేసి, పార్చ్‌మెంట్ పేరుతో రాతకి వినియోగించడం ప్రారంభమైంది. పైగా పాపిరస్ మొక్కలు ఉష్ణప్రాంతాలలో పెరుగుతాయి. కాబట్టి శీతల దేశాలకు పార్చ్‌మెంట్ బాగా పనికి వచ్చింది. మెరుగైన కాగితం మాత్రం చైనీ మేధలో నుండి పుట్టింది. క్రీ॥శ॥ ఒకటవ - రెండవ శతాబ్దాల మధ్యలో నిజమైన కాగితం చైనీయులు తయారు చేశారని అంటారు. చైనాలో కూడా క్రీపూ 1600-256 సంవత్సరాల మధ్య ఉండిన ప్రాచీన చైనీయులు ముకలపైనా, సన్నని వెదురు పొరలపైన రాసేవాళ్లు. కానీ వాటిని అటూ ఇటూ తీసుకువెళ్లడం ఇబ్బందిగా ఉండేది. ప్రత్యామ్నాయంగా పట్టుని కూడా కాగితంలా వాడేవాళ్లు గానీ దాని ఖరీదు వల్ల అది ప్రజాదరణ పొందలేదు. తేనెటీగలు, వ్యాస్ప్‌లు వంటి పురుగులు తమ గూళ్లను సన్నని కాగితం వంటి పొరలతో కట్టడం చూసి, ప్రేరణ పొంది, కలప గుజ్జుతో కాగితాన్ని తయారు చేయవచ్చని కాయ్‌లున్ అనే వ్యక్తి 105వ సంవత్సరంలో నిరూపించాడు. కానీ 2006లో జరిగిన త్రవ్వకాలలో చైనా సైనికులు క్రీపూ. 8వ సంవత్సరంలోనూ కాగితాన్ని వాడేవారని తెలుస్తుంది. కానీ క్రీ.శ. రెండవ శతాబ్దంలో వాడిన కాగితం (రాయడానికి కాకుండా వస్తువులను చుట్టడానికి) కూడా లభించింది. ఇప్పుడు పాశ్చాత్య దేశాలలో విరివిగానూ, మన దేశంలో పాశ్చాత్య పోకడలను అలవర్చుకున్న వారిలో తరచుగానూ కనిపించే టాయిలెట్ పేపర్‌ని ఆరవ శతాబ్దంలోనే వాడేవాళ్లు! క్రీ.శ. 600-1280 మధ్యలో కాగితపు టీ బ్యాగులూ, ఎన్వలప్‌లూ, కరెన్సీ నోట్లూ వాడకంలో ఉండేవి. క్రమంగా, కాగితం చైనా నుండి తూర్పు ఆసియా ప్రాంతాలకు విస్తరించి కాగితాన్ని చూసినా, దాని తయారీ తెలియక చైనీయేతరులు తికమక పడ్డారు. చైనా మాత్రం తన తయారీ పద్ధతిని రహస్యంగానే ఉంచింది. అయితే 604వ సంవత్సరంలో కొరియాకీ, ఆ తరువాత జపాన్‌కీ బౌద్ధ సన్యాసుల ద్వారా కాగితం చేరింది. కానీ వాళ్లు మల్బెరీ చెట్లను వాడేవాళ్లు.

క్రీశ సుమారు 750 ప్రాంతాలలో కాగితపు తయారీ మధ్యప్రాచ్య దేశాలకు పాకింది. బాగ్దాద్‌లో మందమైన కాగితాన్ని తయారు చేసేవాళ్లు (చైనీయుల కాగితం మృదువుగా, చాలా పల్చగా ఒకవైపై రాసే విధంగా ఉండేది). కైరోలో కూడా దళసరి కాగితం తయారు చేస్తుంటే ఇరాన్‌లో మాత్రం పల్చటి కాగితం తయారయ్యేది. ఇరాన్ పద్ధతినే భారతదేశం కూడా అనుసరించింది.

యూరప్‌లో తొలి పేపర్ మిల్లు స్పెయిన్‌లో 1120లో నిర్మించబడింది. అప్పట్లోనూ, ఆ తరువాత చాలా కాలం వరకూ గోంగూర పీచుని, నూలు వస్త్రపు ముక్కల్ని కాగితపు తయారీలో వాడేవాళ్లు. క్రీశ. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం లాంటిది కాగితపు తయారీని సులభతరం చేసింది. ఆవిరి యంత్రాలు, కలప గుజ్జు కలిపి ఎక్కువ మోతాదులో కాగితాన్ని ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో ఫౌంటెయిన్ పెన్, పెన్సిల్, ప్రింటింగ్ ప్రెస్‌లు ఆవిర్భవించ డంతో 19వ శతాబ్దాన్ని కాగితం అనూహ్యంగా ప్రభావితం చేసింది. సుమారు 1900 సంవత్సరానికి పుస్తకాలు, వార్తాపత్రికలు సాధారణమై పోయాయి!.

గుటెన్‌బర్గ్



పాపిరస్ మొక్కలు

పాపిరస్‌తో చేసిన పేపర్

పచ్చి బంకమట్టి పలకలపై పదునైన పుల్లతో గీయడం ద్వారా రాసినవి. క్రీస్తు పూర్వం 3100 ప్రాంతంలో మెసపొటోమియాలో ఇటువంటి పలకల ఆధారంగా అభివృద్ధి చెందిన 'రాత' ఉండేది. దాదాపు అదే కాలంలో ఈజిప్షియన్లు చిత్రాలను గీసి చదువుకునేవారు. దీనినే హైరోగ్లిఫిక్స్ అనేవారు.

మొదట 'నిజమైన' అక్షరాలు క్రీస్తు పూర్వం 1800-1300ల మధ్య సెమిటిక్ ప్రజల ద్వారా అభివృద్ధి చేయబడ్డాయి. నోటితో అనే శబ్దాన్ని సూచించే అక్షరాలు రావడం అదే మొదలు. ఆ తరువాత గ్రీకు అక్షరాలు రూపొందాయి. వాటిని ఆధారంగా చేసుకొని ఎట్రూస్కోన్లు రోమన్ అక్షరాల్ని తయారు చేశారు. ఇప్పుడు మనం వాడుతున్న ఆంగ్ల అక్షరాలు అది రోమన్ అక్షరాలే. రోమన్లు ఎట్రూస్కాన్‌ల రాత తీసుకుని లాటిన్ భాష రాసేవాళ్లు. అదే అన్ని పాశ్చాత్య యూరోపియన్ భాషలకి పాకింది. రోమన్లు జయించిన చాలా ప్రాంతాలలో అసలు రాసే భాషే లేదు. కాని క్రైస్తవం వ్యాప్తి చెందడంతో బైబిల్‌ని ఇతర భాషల్లోకి తర్జుమా చేయవలసి రావడం, ఆ కారణంగా కొత్త అక్షరాలని అభివృద్ధి చేయవలసి వచ్చింది.

భారతదేశపు అక్షరాలు అరామైక్ లిపినుండి పుట్టాయని అంటారు. అందుకు కారణం క్రీ.పూ. 800-600 ప్రాంతాలలో బాబిలాన్, భారత్‌ల మధ్య వర్తకం పెరగడం. పైగా



బ్రహ్మీలిపి సృష్టికర్తలు తమ భాష ఉచ్చరణను విశేషంగా విశ్లేషించారు. వారు ప్రతి శబ్దానికీ ఒక అక్షరాన్ని రూపొందించారు.

క్రీస్తుపూర్వం 7-4 శతాబ్దాల మధ్య ఎప్పుడో జీవించిన పాణిని తన చుట్టూ ఉన్నప్రజలు మాట్లాడే భాషను, అది వాడబడే విధానాన్ని కూలంకషంగా పరిశీలించి సుదీర్ఘ వ్యాకరణాన్ని రూపొందించాడు.

ఫూ-సి చక్రవర్తి క్రీపూ 2852-2738లో ఉండే వాడు. చైనీయుల లిపిని రూపొందించింది అతనే. తాబేలు డిప్పపైనున్న గుర్తులను ఆధారం చేసుకొని తిన్నని, విరగని గీతలతో చైనీస్ లిపిని తయారు చేశాడని అంటారు. ప్రపంచంలో అతి ప్రాచీన లిపి చైనీస్. అది 4000 సంవత్సరాల నుండి అతి తక్కువ మార్పులు చెందింది. ఆ లిపిలో అక్షరాలు లేవు. అన్నీ పదాలే. మరి చైనాలో అక్షరాలు ఎందుకు అభివృద్ధి కాలేదు?

చైనాలో మాండలికాలు చాలా ఎక్కువ. పైగా ఒక్కో మాండలికానికి మరో మాండలికానికీ వ్యత్యాసం కూడా చాలా ఎక్కువ. ఒకవేళ అక్షరాలే వచ్చి ఉంటే, ప్రతి మాండలికానికీ ఒక్కో ప్రత్యేక లిపి కావలసిన వచ్చేది. అంతేకాదు చైనా భాషలో ఒకే రకంగా పలికే శబ్దాలు, పదాలు అనేకం ఉన్నాయి. ఒకే పదం దజన్ల కొద్దీ వేరే పదాలలాగే వినిపిస్తుంది. (ఇంగ్లీషులో to, two, too లాగా) అక్షరాలు పదాల శబ్దాన్ని బట్టి ఉన్నాయి. కాబట్టి ఇలా ఒకేలా వినిపించే శబ్దాల్ని వేరుగా రాయడం కష్టమైంది.

చాలా రాత వ్యవస్థలు అంకెలతోనే ప్రారంభమయ్యాయి (ఎందుకంటే రాత అవసరం వ్యాపారంతో ప్రారంభమైంది కాబట్టి). సున్నా మన దేశంలోనే పుట్టింది. సున్నాయే అయినా, దాని విలువ గణిత శాస్త్రంలో అపారం. ఈ వ్యవస్థను తొమ్మిదవ శతాబ్దంలో అరబ్బులు తీసుకుని యూరప్ మొత్తం వ్యాపింపచేశారు. ఇప్పుడు సున్నా లేని గణితాన్ని ఊహించలేము.

అలాగే బ్రెయిలీ లిపి కూడా ఒక ప్రత్యేకమైన రాతే! అంధులకు అనుకూలంగా, చదవడానికి వీలుగా ఉండే ఈ విశిష్ట లిపి లూయీ బ్రెయిలీ అనే ఆయన ప్రసాదం.

ఇవన్నీ బాగానే ఉన్నాయి గానీ, ఈ నాటికీ లిపి లేని భాషలు చాలా ఉన్నాయంటే నమ్ముతారా? మనలో మన మాట.... ప్రపంచంలో ఈ నాడు మొత్తం 6,912 జీవ భాషలున్నాయి! మాండలికాలూ లెక్కిస్తే దాదాపు 50,000!.

అచ్చు మొదలైందిలా...

కాగితమూ, కలమూ, సిరా... అన్నీ వచ్చాయి గానీ, రాసిందే పదే పదే రాయడం ఎంతవారికైనా విసుగు కలిగించే పనే. పైగా ఆ ప్రక్రియ చాలా సమయం తీసుకుంటుంది. ఈ ఇబ్బందులు తొలగించే ముద్రణ పద్ధతి సమాచార వ్యాప్తిలో భారీ విప్లవాన్ని తెచ్చిందనే చెప్పాలి.

చాలా పరికరాల్లాగే ముద్రణ 'యంత్రం' కూడా చైనాలోనే తయారైంది. చెక్కముక్కలపై ఉబ్బెత్తుగా అక్షరాలను చెక్కి వాటిపై సిరా పూసి దానిని మరో కాగితంపై 'అచ్చొత్తే' ప్రక్రియని చైనీయులు వాడేవారు. కానీ ఆధునిక ముద్రణ మూలాలు సుమారు 500 ఏళ్ళ క్రితం నుండే మొదలయ్యాయి. వాస్తవానికి 1045 సంవత్సరంలో బైషెంగ్ అనే అతను కదిలే ముద్రణ పరికరాన్ని రూపొందించాడు. అతను ప్రతి 'అక్షరానికి' వేరు వేరుగా ఒక్కో అచ్చు తయారు చేశాడు. కానీ ఈ పరికరం యంత్రంగా అభివృద్ధి చెందలేదు. కారణం చైనా భాషలో ఉండే అసంఖ్యాక 'అక్షరాలు'. అందువల్ల వారికి చెక్కపై అచ్చుల్ని తయారు చేయడమే (కావలసిన అక్షరాలన్నీ కలిపి) సులభంగా ఉండేది. ఒక పక్క ప్రాక్ దేశాలలో చెక్క అచ్చుల్ని వాడుతుంటే, యూరప్‌లో చేతి రాతతో చూచిరాతలే కొనసాగేవి. పధ్నాలుగవ శతాబ్ది చివరలో వాళ్లు బ్లాక్ ప్రింటింగ్ కనుగొన్నారు (చైనీయులు వాడటం ప్రారంభించిన 400 సంవత్సరాల తరువాత!).

గుటెన్‌బర్గ్ అద్భుత సృష్టి

పధ్నాలుగు వందల నలభై సంవత్సర ప్రాంతంలో జర్మన్‌లో జొహాన్నెస్ గుటెన్‌బర్గ్ లోహంతో చేసిన అక్షరాల అచ్చులను వాడుతుండేవాడు. అతను ద్రాక్షపండ్లను వత్తి, రసం తీసే యంత్రాన్ని అచ్చు యంత్రంగా మార్చాడు.

తాను రూపొందించిన లోహపు అక్షరాలని అవసరమైనట్టు పేర్చి వాటిపై ఇంకుపూసి, కాగితంపై అచ్చొత్తేవాడు. గుటెన్‌బర్గ్ ముద్రణ యంత్రం రోజుకి 300 కాపీలు ముద్రించేది. ఆ రోజుల్లో అదే అద్భుతం. అంత వేగంగా పుస్తకాలు ఎలా ప్రింటయ్యేవో అర్థంకాక ప్రజలు ఆశ్చర్యపోయేవాళ్లు. పదహారవ శతాబ్దం ప్రారంభంకల్లా యూరప్‌లో వెయ్యికి పైగా ప్రింటింగ్ ప్రెస్‌లు స్థాపించబడ్డాయి.

గుటెన్‌బర్గ్ యంత్రం ఎటువంటి పెద్ద మార్పులు లేకుండా 19వ శతాబ్దం వరకూ కొనసాగింది, ఫ్రెడ్రిక్ కోనిగ్ అనే మరో జర్మన్ ఆవిరితో నడిచే ప్రెస్‌ను 1811లో కనిపెట్టాడు. ఈ రకం యంత్రం ఇప్పటికీ వాడకంలో ఉంది. కాకపోతే ఆవిరిని వాడటం లేదు. ఈ యంత్రం గంటకి 1,100 షీట్లను ముద్రించేది. రిచర్డ్ హో అనే అమెరికన్ 1846లో రూపొందించిన ప్రెస్ గంటకు 20,000 షీట్లు ముద్రించేది. ఆ తరువాత మరింత మెరుగైన , వేగవంతమైన యంత్రాలు వచ్చాయి. లోహపు అక్షరాలని గుటెన్‌బర్గ్ చేత్తో అమర్చినట్టే ఇప్పటికీ కొన్నిప్రెస్‌లు అమర్చి ముద్రిస్తున్నా టైప్ సెట్టింగ్ స్కానింగ్ వంటి అత్యాధునిక అభివృద్ధులు ముద్రణా రంగంలో అనూహ్యమైన మార్పులు తీసుకువచ్చాయి.

ఇప్పుడు ముద్రణలో మనకి అవగతం కానన్ని ప్రక్రియలూ, పద్ధతులూ వచ్చాయి. మరెన్నో రానున్నాయి. ఆలోచనల్ని వాటికన్నా వేగంగా అక్షరాల్లోకీ, అటునుండి పుస్తకాలలోకీ మార్చేసే టెక్నాలజీ మన వేళ్ల చివరనే ఉంది. అయినా సరే రాతి గుహల్లో రాతి ముక్కలతో మొదట గీత గీసిన రాతి యుగపు మానవుడే మన భవిష్యత్తు రాత రాసింది.

ఇవండీ అక్షరాలు... కాగితాలు... పుస్తకాలు...
ప్రింటింగ్ విశేషాలు...
మొత్తం మీద ఇదో పుస్తక ప్రపంచం.

అందమైన రాత

అందమైన చేతి రాతను కాలిగ్రఫీ అంటారు. ప్రింటింగ్ ప్రెస్‌లు ఆవిష్కరించబడక ముందు, దాదాపు 500 సంవత్సరాల క్రితం, పుస్తకాలు చేత్తో రాయవలసి వచ్చేది. ఎన్ని 'కాపీ'లు కావాలంటే అన్నీ 'చూచిరాత' రాయవలసిందే.

ఈకలు, కుచ్చుకుంచెలతో అందంగా ఒంపులు తిరిగిన అక్షరాలతో రాసిన ఆనాటి రాతలు ఈనాటికీ చూడముచ్చటగా ఉంటాయి. అలాంటి పుస్తకాల్లో కేవలం అక్షరాలే కాక ప్రతి అక్షరం కూడా ఓ అలౌకిక అనుభూతికి అద్దం పడుతుంది. చిత్రకళని, రాతని సంగమం చేసి, పదాలతోనే చిత్రాలను చూపించిన విచిత్ర కళ కాలిగ్రఫీ.

డిజిటల్ యుగం వచ్చి అసలు రాత తాలూకు రాతనే చెరిపివేస్తున్న నేపథ్యంలో చేతి రాతకు ఇంకా కొంత విలువ ఉంది. కంప్యూటర్లలో సైతం చేతి రాతను నిబిడీకృతం చేసి వాడుతున్నామన్న వాస్తవమే అందమైన చేతిరాత గల వారికి ఊరడింపు.



కాలిగ్రఫీని ఒక అద్భుతమైన కళాకృతి స్థాయికి తీసుకు వెళ్లింది అరబిక్, చైనీయుల లిపులే. వెడల్పు పాళీలతోనూ, మందమైన కుంచెలతోనూ రూపొందే అక్షరాలు, వాటి అమరిక చూపులను కట్టిపడేస్తాయి. ఈనాడు కాలిగ్రఫీ కళ తెలిసిన వాళ్లు తక్కువయ్యారు. కీబోర్డు మీద కొట్టి కొట్టి వేళ్లు నొప్పి పుట్టించుకుంటూ మామూలు చేతి రాతనే రాసే ఓపిక కోల్పోయిన నేటి తరానికి కాలిగ్రఫీ ముచ్చట్లు ముచ్చెమటలు పోయిస్తాయి.

కథ

పులిబోను

శ్రీశైలపు రామకృష్ణ

"గుడ్ నేమ్! నీలాంటి వారు ఈ సొసైటీలో అక్కడక్కడ ఉండాలయ్యా! సరే కాని, రికార్డు ఇక్కడే వదిలి వెళ్ళు! కోళ్ళు లేటయితే చచ్చిపోతాయ్ అంటున్నావుగా! రిటన్‌లో ఇలాగే వస్తావుగా! అప్పుడు రికార్డు తీసుకెళుదువుగాని! లేదా ఓ మూడొందలు ఫైన్ కట్టేస్తానంటావా? ఇప్పుడే రసీద్ రాసి ఇచ్చేస్తాను. రికార్డు పట్టుకెళ్ళిపో! ఇప్పుడు కూడా దేనికి ? ఎందుకు అని క్వశ్చన్స్ అడగమాకు. ఎందుకంటే మోటారు వెహికల్స్ యాక్ట్ ప్రకారం అప్పుడప్పుడు ఇలా కడుతుండాలి! అది రివాజు, అర్థమయ్యిందా?" అన్నాడు వ్యంగ్యంగా సి.ఐ.

"అన్నా! లే అన్నా! షిఫ్టింగ్ అయిపోయింది. లే అన్నా!" అంటూ క్లీనర్ అప్పారావు గట్టిగా కుదిపి లేపేసరికి కళ్లు నులుము కుంటూ డ్రైవర్ రామరాజు స్ప్రింగులా లేచాడు. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని చిన్నగా ఆవులిస్తూ ఆ పెంకుటింటి కేసి కదిలాడు. ఆ ఇంటి వరండా గుమ్మం ముందు వున్న మోటార్ స్విచ్ ఆన్ చేశాడు. పైపులో ధారగా వస్తున్న నీళ్ళు ముఖంమీద చల్లుకున్నాడు. నాలుగు పదుల వయసు దాటిన రామరాజు పౌల్ట్రీ వర్కింగ్‌లో యమ యాక్టివ్! ఈ ఫీల్డులో టైంకు నిద్రుండదు. సమయానికి భోం చేయటానికి వీలుండదు. ఏ సమయానికి ఎక్కడెక్కడో! లోడింగ్ పడితేనే తిండి లేకపోతే ఇంతే సంగతులు! నీళ్ళు ముఖాన పడేసరికి కళ్ళు కాస్త తెరిపిచ్చినాయ్! వచ్చి స్టీరింగ్ ముందు కూలబడ్డాడు.

"బ్రాయిలర్ చిన్నబండికి షిఫ్టింగ్ ఇవ్వగా మన లైన్‌కి ఉంచాల్సినవి ఉంచేసి మిగిలిన కోళ్ళు షెడ్‌లో దించేశార్రా !!!? అడిగాడు రామరాజు.

"అవునన్నా!" అన్నాడు మరో క్లీనర్ గోవింద్.

"ఫారం కోళ్ళు, బండకోళ్ళు మన లైన్‌కి సరిపడాల్సినవి బండికి ఎక్కించారా?"

"ఎక్కించామన్నా!" అన్నారు ఆ ఇద్దరూ ముక్త కంఠంతో!

"సరే!" అంటూ ఇగ్నీషన్ కీ తిప్పుతూ టైం చూసుకున్నాడు రామరాజు. అది సమయం రాత్రి రెండు గంటలని సూచిస్తోంది.

"మంచి సమయంరా! పైగా సీలేరు నుంచి చిత్రకొండ వెళ్ళాలిగా! ఇలా బయలుదేరితేనే సాయంత్రం తొందరగా ఘాట్ దిగేయటానికి వీలుంటుంది. ఏమంటార్రా!"

"అవునన్నా! ఇదే కరెక్టు టైం! పైగా ట్రాక్ ఉండదు. జర్నీ తేలుతుంది" అన్నారాఇద్దరు! ఆ మాటలకు చిన్నగా నవ్వుతూ రామరాజు ముందుకు దూకించాడు ట్రక్కుని! కొద్ది క్షణాల్లో టౌన్ సెంటర్‌కు చేరుకున్న రామరాజు అక్కడి ఓ టీ దుకాణాన్ని చూసి బ్రేకు వేశాడు!

"ఒరేయ్ తమ్ముళ్ళు ఛాయ్ చెప్పండ్రా!" అంటూ ఓ ఇరవై నోటుని అందించాడు హుషారుగా రామరాజు. అది అందుకున్న క్లీనర్ గోవింద్ అంతే హుషారుగా బండి దిగి క్షణాల్లోనే టీ తెచ్చి అందించాడు.

టీ అమ్మే ఆవిడ దగ్గరే నాలుగు కొబ్బరి కాయలను ఎంచుకొని వాటితో బండి ఎక్కి కూర్చున్నాడు 'నీదే లేటన్నట్లు'! టీ తాగిన రామరాజు సిగరెట్ ముట్టించి ఓ దమ్ములాగి బండి స్టార్ట్ చేశాడు. ఐదు టన్నుల బరువుతో ఉన్న ఆ వ్యాన్ క్షణాల్లో బలం పుంజుకుని అరవై వేగంతో దూసుకు పోతోంది! ఓ అరగంట గడిచింది. బండి కీచుమన్న శబ్దంతో ఆగింది! కొబ్బరి కాయను తీసుకుని బండి దిగిన క్లీనర్ విఘ్నేశ్వరుడి గుడి ముందు కొట్టి తిరిగి కొబ్బరి చెక్కతో బండి ఎక్కి కూర్చున్నాడు. బండి కదిలింది. మరో పదినిముషాల్లో ఘాట్ రోడ్డు స్టార్టయ్యింది. పురిటి నొప్పులు పడుతున్న 'స్త్రీ' లా భారంగా కదులుతూ పెడబొబ్బలు పెడుతోంది ట్రక్కు! మరో అరగంటలో తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న 'బోడ కొండమ్మ తల్లి' గుడి వద్ద ఆగింది ట్రక్కు! కొబ్బరి కాయ కొట్టి వచ్చాడు ఆ తల్లికి అందులో ఒకడు! మళ్ళీ బండి కదిలింది. చలిపులి తన పంజా విసరడంతో రెట్టింపయింది ఒణుకుడు. దానితోపాటు ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తుండడం వలన రోడ్డు సరిగ్గా అగుపించటం లేదు. పొగమంచు దానిని కప్పేస్తోంది. హెడ్‌లైట్లని డిమ్‌లో ఉంచి అప్పుడప్పుడు వైపర్‌ని ఆన్ చేస్తూ చాలా జాగ్రత్తగా డ్రైవ్ చేస్తున్నాడు రామరాజు! మరో నాలుగు కిలోమీటర్లు వెళితే అక్కడితో ఒక దఫా ఘాట్ పూర్తయి పల్లపు రహదారి మొదలవుతుంది. దాదాపు యాభై కిలోమీటర్లు వరకు సాఫీగా ఉంటుంది ప్రయాణం! అక్కడి నుంచి సీలేరు ఎగుడు దిగుడు ఘాట్ ప్రారంభమవుతుంది! అయినా సరే మంచు వలన ట్రక్కుని కాస్త నెమ్మదిగానే పోనిస్తున్నాడు రామరాజు! నలభై నిమిషాల్లో లోతు గెడ్డ జంక్షన్‌కి చేరుకుంది వ్యాన్! అక్కడ ఉన్న స్టాకు పాయింట్ వద్ద బ్రేకు వేసిన రామరాజు హారన్ గట్టిగా మోగించాడు!

అంత చలిలోనూ అంత చీకటిలోనూ ఓ యాభై ఏళ్ళ స్త్రీ వీధి గుమ్మం లైటు వేసి 'బాక్సు బ్రాయిలర్, ఓ ఇరవై ఫారం కోళ్ళు వెయ్యండి' అంది!

క్లీనర్లు బండి దిగి ఆమె చెప్పిన ఆర్డర్ కోళ్ళు దించి గేట్లు వేసి వచ్చి కేబిన్‌లో రిలాక్స్‌డ్‌గా కూర్చున్నారు. రామరాజు ఆమెకు దించిన కోళ్ళ తాలూకు చీటీ రాసి ఇచ్చి బండి స్టార్ట్ చేశాడు. మరో ఇరవై నిమిషాల్లో చింతపల్లి చేరుకున్న రామరాజు ఆ ఇంటి వద్ద రోడ్డులో బండిని లోడు గేరులో ఉంచి ఏండ్ బ్రేక్ వేసి ఇంజన్ ఆపి దిగాడు! క్లీనర్లతో లాభం లేదనుకుని నేరుగా తనే

ఆ లైన్‌కే పెద్ద కస్టమర్ అయిన సింగ్ గారి ఇంటి తలుపు తట్టాడు!

"ఎవరయ్యా! ఎవరు? కొంపదీసి తలుపులు గాని బద్దలు గొట్టేస్తారా ఏంటి?" అంటూ కాస్త చిరాగ్గా వచ్చిన సింగ్ రామరాజుని చూసి, ఆయన వయసుకి, ఆయనకున్న అనుభవానికి, అన్నింటికి మించి ఆయన మంచితనానికి విలువనిచ్చే అతడు వెంటనే మెత్తబడి...

"ఓఁ రామరాజు! నువ్వా? ఏంటి ఇంత రాత్రప్పుడు వచ్చేశావ్? కంపెనీ వాళ్లు లోడింగ్ పాయింట్ దగ్గరే ఇచ్చారా ఏంటి?"

"ఇంకా రాత్రేంటి సార్! తెల్లవారి నాలుగవుతుంటేను...." చెప్పాడు అసలు విషయాన్ని రామరాజు!

"ఓహోహ్! టైం చూడలేదులే! నాలుగయ్యింది. ఎలా? షెడ్‌లో ఇంకా కోళ్ళు ఉన్నాయ్! తెల్లారి ఆరింటికయితే బావుండును! ఇప్పుడైతే ఈ చీకటిలో అవి ఎటూ కదలవు. ఈ కోళ్ళు, ఆ కోళ్ళు టైట్ అయ్యి తొక్కేసుకుంటాయ్! తెల్లారి ఆరింటి వరకు ఆగకూడదు! అప్పటికి పూర్తి వెలుగు వచ్చేస్తుంది! అప్పుడు దించొచ్చు! "అడిగాడు రిక్వెస్టుగా సింగ్ గారు. "భలే వారు సార్! బండి సీలేరు వరకే కాదు చిత్ర కొండ వెళ్ళాలి. పైగా ఫుల్ లోడు! రెండు గంటల వెయిటింగ్ అంటే కోళ్ళు చలికి కోయ్యబారి పోతాయ్! పైగా మంచు వర్షంలా కురుస్తోంది! అంతకీ కాకపోతే మా సార్‌తో ఫోన్‌లో మాట్లాడండి!" అన్నాడు రామరాజు!

నువ్వు అంతగా చెప్పాక తప్పుతుందా? ఒక వేళ అక్కడికి ఫోన్ చేసినా నువ్వు చెప్పిందే ఆయన చెబుతాడు! ఇది చాలా రిస్క్ బిజినెస్ ! అబ్బాయిని పంపుతున్నాను. షెడ్లో ఉన్న పాత కోళ్ళని ఓ పక్కగా నెట్టి నాకు వేయాల్సిన కోళ్లకు చాలా జాగ్రత్తగా వేయండి! ఒక వేళ అంతకీ షెడ్ చాలక పోతే సీజన్ కదా! పక్కషాపుని కూడా నేనే అద్దెకు తీసుకున్నాను. అందులో వేయండి! బీ కేర్ ఫుల్ బాబూ!" అంటూ వాళ్ళ అబ్బాయిని హెచ్చరిస్తూ లోపల కెళ్ళి తలుపేసుకున్నాడు సింగ్‌గారు. ఆ సింగ్ గారి అబ్బాయి చలికి బైక్ తీయలేక ఆ వ్యాన్‌లోనే ఎక్కి కూర్చున్నాడు. ఎలాగూ వ్యాన్ వెళ్లిన దారి నుంచే తిరిగి వస్తుందన్న ఆలోచనతో! అక్కడికి ఫర్లాంగు దూరంలో ఉన్న ఆ స్టాక్ పాయింట్‌కు కొద్ది క్షణాల్లోనే చేరుకుంది వ్యాన్! దించాల్సిన 600 బ్రాయిలర్, 300 ఫారం, 50 బండకోళ్ళు వ్యాన్‌లోంచి దించేసరికి గంటన్నర సమయం పట్టింది. బండి బయలుదేరి ఆర్.వి.నగర్ వెళ్ళేటప్పటికి ఆరు గంటలయ్యింది. అక్కడ ఉన్న ఓ మూడు చిన్నపాటి చికెన్ కొట్ల వద్ద కోళ్ళు ఆర్డర్ ప్రకారం వేసి గూడెం చేరుకునేప్పటికి ఆరున్నర దాటింది. సరిగ్గా గూడెం కొత్తవీధి జంక్షన్‌కి రీచ్ అవుతుండగా పొడవాటి రైఫిల్‌తో ఉన్న ఓ వ్యక్తి ఆటకాయించాడు.

రామరాజుకి పరిస్థితి అర్థమయి పోయింది. 'ఇంత ఉదయాన్నే ఈ ఎముకలు కొరికే చలిలో మోహరిస్తూ ఇలా తగలడ్డారేంటబ్బా!' అనుకున్నాడు మనసులో. ఆ జంక్షన్‌కి అటు వైపు ఓ రెండు మార్కెట్ వ్యాన్‌లు, ఓ కమెండర్ జీపు వీరు ఆపడం వలనే కాబోలు పక్కకు తీసి పార్కు చేసి ఉన్నాయ్! సదరు కానిస్టేబుల్ రామరాజు కేసి చాలా సీరియస్‌గా చూస్తూ, "నీ సీ బుక్, లైసెన్స్ పట్టుకురావోయ్" అన్నాడు.

"ఎందుకండీ! మా వన్నీ కరెక్టుగానే ఉంటాయ్" అన్నాడు ఏ మాత్రం తొణకకుండా రామరాజు.

"అయితే ఏంటి! రికార్డ్సు కరెక్టుగా ఉంటే పోలీసులకి చూపించకూడదని రూలేమన్నా ఉన్నదేంటి! పోయి అలా పక్కన బండిని పార్కుచేసి రికార్డ్సు పట్టుకురా!" కటువుగా పలికాడు కానిస్టేబుల్.

రామరాజు నిదానంగా ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలోకి బండిని పోనిచ్చి పార్కు చేసి రికార్డ్సుతో బండి దిగాడు. ఆ జంక్షన్‌లో ఓ కిరాణా షాపు ముందు ఈజీ చైర్‌లో భైఠాయించిన ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ముందుకు వచ్చాడు! ఆ సి.ఐ మరో బండి రికార్డ్సు చూస్తూ ఆ బండిగల ఆసామితో ఏదో అంటున్నాడు. ఈలోపు అదే కానిస్టేబుల్,

"ఏయ్ ఇలా రా! ఆ రికార్డ్సు ఇలా ఇవ్వు!" అన్నాడు. మరింత కటువుగా!

"నేను సార్‌కి చూపిస్తాను" అని రామరాజు అనగానే ఆ పక్క బండి రికార్డ్సు చూస్తూ మాట్లాడుతున్న సి.ఐ. దృష్టి వెంటనే రామరాజు మీద పడింది.

"వీడు చాలా ముదురులా ఉన్నాడు సార్!" అన్నాడు కానిస్టేబుల్ సి.ఐ.తో.

"ఏది? ఆ రికార్డ్సు ఇలా ఇవ్వు!" అడిగాడు సి.ఐ. రామరాజు వెంటనే అందించాడు వాటిని!

"సీ బుక్, పర్మిట్, గ్రేజింగ్‌లో బ్రేక్, ఇన్సూరెన్స్, రోడ్ ట్యాక్స్, లైసెన్స్ ఆఖరుకి పొల్యూషన్ కార్డుతో సహా అన్నీ పగడ్బందీగా ఉండడం చూసిన సి.ఐ. మనసులో మరేమాలోచించాడో ఏమో వెంటనే,

"ఓ పదిహేనొందలు ఫైన్ కట్టండోయ్!" అన్నాడు ఉపోద్ఘాతం లేకుండా!

"ఎందుకు సార్! దేనికి?" అడిగాడు రామరాజు.

"ఎందుకా? హేయ్ టూ నాట్ సెవెన్! వీడి బండి నెంబరు నోట్ చేసి స్టేషన్‌కి తీసి కెళ్ళు! అప్పుడు చెబుతాను. దేనికీ! ఎందుకో! ఎయిర్ పొల్యూషన్ కార్డు ఉందా? యానిమల్ డిపార్ట్‌మెంట్ నుంచి డాక్టర్ సర్టిఫై చేసిన కాగితం ఉందా?" అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు రామరాజు మీద సి.ఐ. కంటి కొసల్లోంచి పైకి ఉబకటానికి ప్రయత్నిస్తున్న కన్నీళ్ళను కంట్రోల్ చేసుకుంటూ రామరాజు.

"పెట్టండి సార్! పెట్టండి! మేమేదో దొంగచాటున కొనుక్కురావటం లేదు సార్! పక్కాగా లిమిటెడ్ ఫామ్స్ నుంచి రాజ మార్గాన కొనుక్కొస్తున్నాం. ఎంతయితే లాభం ఉంటుందో అంతకంటే డబుల్ రిస్క్, నష్టం ఉంటుంది సార్ బిజినెస్‌లో! పౌల్ట్రీ ఫీల్డులో ట్రాన్స్‌పోర్టు రంగం యథేచ్ఛగా సాగినంత కాలం ట్రేడర్ (సప్లయర్) గుండెల నిండా ఊపిరి పీల్చుకోగలుగుతాడు. మార్గంలో ఏదైనా అనుకోని అవాంతరం వచ్చిపడి బండి బ్రేకయితే సరుకంతా డామేజ్ అయి ఆర్నెల్లపాటు సంపాదించినదంతా ఊడ్చుకు పోతుంది. అంతలా ఉంటుంది సార్ నష్టం. ఇప్పటికే ఇరవై నిమిషాలయ్యింది. మీరిప్పుడు బండి ఆపి! అసలే రాత్రి వచ్చిన కోళ్ళు కాస్త గురకతో ఉన్నాయ్! గంట బండి ఆపితే చాలు బాక్సుకి రెండేసి, మూడేసి, అంటే వందల్లో కోళ్ళు చచ్చిపోతే వేలల్లో పూడ్చునంత నష్టం వస్తుంది! తమరు ఒకసారి మానవత్వంతో ఆలోచించి చూడండి సార్! తమ వంటి ఉన్నతమైన ఆఫీసర్‌కి చెప్పేటంతటి వాడిని కాదు!" అన్నాడు సుదీర్ఘమైన వివరణ ఇస్తూ!

ఏ మాత్రం తొణికిసలాడకుండా తన గోడుని వీలయిన పద్ధతిలో వివరించిన రామరాజుని కనురెప్ప వేయకుండా చూసిన సి.ఐ. ఒక్క క్షణం విస్మయానికి లోనయ్యాడు! పోలీసులంటే ప్రజలకు మిత్రులు గానే వుండాలి. కాని వారికి శత్రువులుగా మారకూడదని రామరాజు అంటించిన సున్నితమైన చురకల వలన ఆయనకు సరయిన కర్తవ్యం ద్యోతకం అయ్యింది! తామెంత కటువుదనాన్ని ప్రదర్శించినా ఏ మాత్రం బెదరకుండా ఎంత గుండె ధైర్యంతో జరగబోయే పరిస్థితిని తన ముందుంచుతూ, 'ఇందుకు నువ్వే బాధ్యుడివి' అన్నట్లున్న అతడి మాటలకు చలించిపోయాడు.

"ఏయ్! ఏటి! మా సి.ఐ. గారికే లెక్చర్లిస్తున్నావ్! మోకాలితో కడుపులో ఓ గుద్దు గుద్దానంటే.... చచ్చూరుకుంటావ్!" అంటూ కానిస్టేబుల్ రామరాజు వైపు దూసుకొస్తూ ఉంటే,

"ఆగవయ్యా! ఆగు! ఏమయ్యా నీ పేరు?" సూటిగా అడిగాడు రామరాజుని సి.ఐ.

"రామరాజు సార్!" అన్నాడు అంతే వినయంగా! అక్కడ ఉన్న కానిస్టేబుళ్లు ముగ్గురూ రామరాజు కేసి, సి.ఐ. కేసి మార్చి మార్చి చూస్తున్నారు.

"గుడ్ నేమ్! నీలాంటి వాడొకడు ఈ సొసైటీలో అక్కడక్కడ ఉండాలయ్యా! సరే కాని, రికార్డు ఇక్కడే వదిలి వెళ్ళు! కోళ్ళు లేటయితే చచ్చిపోతాయ్ అంటున్నావుగా! రిటన్‌లో ఇలాగే వస్తావుగా! అప్పుడు రికార్డు తీసుకెళుదువుగాని! లేదా ఓ మూడొందలు ఫైన్ కట్టేస్తానంటావా? ఇప్పుడే రసీదు రాసి ఇచ్చేస్తాను. రికార్డు పట్టుకెళ్ళిపో! ఇప్పుడు కూడా దేనికి ? ఎందుకు అని క్వశ్చన్స్ అడగమాకు. ఎందుకంటే ఇది మోటారు వెహికల్స్ యాక్ట్ ప్రకారం అప్పుడప్పుడు ఇలా కడుతుండాలి! అది రివాజు, అర్థమ య్యిందా?" అన్నాడు వ్యంగ్యంగా సి.ఐ.

"లేదు సార్!. ఇప్పుడే కట్టేస్తాను సార్! ఎందుకంటే బండి ఒరిస్సా వెళ్లాలి! రికార్డు లేకపోతే అక్కడేమైనా ఇబ్బంది ఎదురైతే పైగా మన స్టేట్ కూడా కాదు. పెద్ద ప్రాబ్లమ్ అవుతుంది. ఇదిగో సార్"! అంటూ ఖర్చులకని ఉన్న డబ్బుల్లో మూడొందలు తీసి ఇచ్చి రసీదు రాయించుకుని రికార్డు తీసుకున్న రామరాజు 'బ్రతుకు జీవుడా' అంటూ అక్కడి నుంచి బయట పడి బండి ఎక్కాడు.

❋

డా॥ జె.పి.వైద్య



'హరికిషన్ గోస్వామి'కి 'మనోజ్ కుమార్' అని పెట్టుకోవాలన్న కోరిక కలగడానికి పూర్వపర కారణాలు చాలా మంది రసికులకు తెలియక పోవచ్చు. యువకులందరికీ ఆ రోజుల్లోని బాలివుడ్ సూపర్‌స్టార్ 'దిలిప్ కుమార్' పాత్ర పేరు 'మనోజ్ కుమార్'. మన హరికిషన్ గోస్వామి గారు కూడా ముచ్చటపడి ఆ పాత్ర పేరునే తన భావి సినిమా జీవితం కోసం బావుంటుందని భావించి - తానే స్వయంగా నామకరణం చేసుకున్నాడు.

హిందీ సినిమాల దేశభక్త నాయకుడు

సినీ దునియాలో అసలు సిసలు పేర్లు గల్లంతు అయిపోతాయి. హీరోలు, హీరోయిన్లూ అసలు పేర్లు తెర చాటున పెట్టేసుకొని, సరికొత్త పాపులర్ బ్రాండ్ పేర్లతో 'తారకలై' వెలిగి పోతారు.

అదృష్టం లేని 'దురదృష్టవంతులు అసలు సిసలు పేరుతో పాటు నకిలీ సినిమా పేరు కూడా పోగొట్టుకొని పూర్తిగా తెర మరుగై పోతారు. హిందీ సినీ దునియాలో ఎందరివో సరికొత్త పెట్టుడు పేర్లే.

దిలీప్ కుమార్ అసలు సిసలు ఇంటి వాళ్ళు పెట్టుకున్న పేరు 'యూసుఫ్ ఖాన్'. రాజ్‌కపూర్, షమ్మీకపూర్‌ల పేర్లు కొంత మార్పులతో వెలిగి పోయాయి. జితేంద్ర, రాజేష్ ఖన్నా, సంజీవ్ కుమార్‌ల పేర్లు పూర్తిగా 'తెర నామములే'... వారి కీర్తి ప్రతిష్టలు కూడా వెండి తెర పేర్లతోనే వెలిగాయి. దక్షిణాదిలో సావిత్రి అంతటి ప్రతిభా పాటవాలున్న బాలివుడ్ 'ట్రాజెడి క్వీన్' మీనాకుమారి అసలు సిసలు ఇంటి నామధేయం 'మెహెజబీన్'. ఈ కథ ఇలా వుంటే-తెర మీది పాత్రల పేర్లతోనే గుర్తింపు పొందిన వాళ్ళు కొందరున్నారు.

'జబ్ ప్యార్ కిసీ సే హోతా హై' లో 'పోపట్‌లాల్'గా తళుక్కున వెలిగిన రాజేంద్రనాథ్‌కు అలాంటి మరో పాత్ర మళ్ళీ తిరిగి లభించలేదు. ఆఖరుదాకా ఆయన్ను 'పోపట్‌లాల్' నీడలా అంటుకొని పోయాడు.

మన దేశంలో యువత పిచ్చి పిచ్చిగా చెలరేగి పోయేది రెండు విషయాల కోసమే!

ఒకటి జిలుగు వెలుగుల సినీ ప్రపంచం.... అందులో వెలిగిపోయే నటీనటులంటే పడి చచ్చే మనం 'క్రికెట్ ఫీల్డ్' లోనూ 'క్లీన్ బోల్డ్' అయ్యే అభిమానులం.

జీవితంలో చేతిలో బ్యాట్ కానీ బంతికానీ పట్టుకొని తరించని వాళ్ళు కూడా అలనాడు క్రికెట్ కామెంట్రీల కోసం రేడియోలకూ, ట్రాన్సిస్టర్లకూ చెవులు అంటించుకుని 'ఫ్యాన్‌గిరీ' ప్రదర్శించారు.

రోజుల్లో ఎలక్ట్రానిక్ మీడియా చలువ వల్ల కానీండి లేదా అత్యాధునిక కంప్యూటర్ వ్యవస్థ వల్లా కానీండి. క్రికెట్ మ్యాచ్ సాగినన్నాళ్ళూ చిన్న తెరకు గోడ మీది బల్లిలా అంటుకొని పోవడం చాలా సాధారణమైన సీను.

వర్షం పడ్తుందంటే హాల్లో సోఫాలో గొడుగులు తెరిచి మరీ కూర్చుండే పాగల్ గాళ్ళూ - దీవానాలూ ఉన్నారంటే అతిశయోక్తి కానేరదు.

గల్లీ గల్లీలో సినిమా పోస్టర్లూ , గల్లీ గల్లీలో ఇటుక కుప్పలో లేదా చెక్కకర్ర ముక్కలో 'వికెట్స్' చేసి 20-20కి బదులు 10-10 లేదా 5-5 ఆడుతూ, అంతకన్నా పదింతలు 'లొల్లి' చేసే వీర యువ కిషోరాలు ప్రతీ వూళ్ళో, ప్రతీ పల్లెలోనూ దర్శనమిస్తుంటారు.

కిటికీ అద్దాలూ, మన తలకాయలూ ప్రభువు రక్షణలో ఉంటే తప్ప సౌఖ్యం, సేఫ్టీ గ్యారంటీ లేదు.

క్రికెట్‌లోనూ రాహుల్‌ద్రవిడ్ లాంటి 'మిస్టర్ డిపెండబుల్'-'మిస్టర్ వాల్' అని ముద్దుల భరోసా పేరుంటే-సౌరభ్ గంగూలీకి 'బెంగాల్ టైగర్' సచిన్ టెండుల్కర్‌కు 'మాస్టర్ బ్లాస్టర్', అనిల్ కుంబ్లేకు 'జంటిల్‌మన్', జులపాల హీరో ధోనీకి 'డైనమిక్' అనీ ముద్దు పేర్లున్నాయి.

మన క్రికెట్ గ్రౌండ్స్ నుంచి వడి వడిగా 'సినీ దునియాలోకి ప్రవేశిద్దాం. హిందీ సినీ మాయానగరిలో 'హరికిషన్ గోస్వామి' లేదా 'మిస్టర్ భారత్' లేదా 'భరత్' అంటే కను రెప్ప వేసే లోపల, కనీసం ఆ తరం వాళ్ళు ఠపీమని చెప్పగలుగుతారు-'మనోజ్ కుమార్' అనీ!

మనోజ్ కుమార్ అసలు సిసలు నామధేయం 'హరికిషన్ గోస్వామి'. చాలా మంది అతగాడి జన్మస్థలం పాకిస్తాన్‌లోని 'లాహోర్' అని భావిస్తారు. కాని, ఆయన జన్మస్థలి అలనాటి బ్రిటిష్ ఇండియాకు సంబంధించిన 'నార్త్ వెస్ట్ పాకిస్తానీ ఫ్రాంటియర్' ప్రాంతమైన 'అబ్బోటాబాద్'. చాలా మంది 'పార్టిషన్' రోజుల్లో ఇండియాకు తరలి వచ్చినట్టు- పది సంవత్సరాల ప్రాయంలోనే ఆయన కుటుంబీకులు భారత దేశానికి తరలి వచ్చారు.

'అబ్బోటాబాద్' ఇప్పుడు పాకిస్తాన్‌లోని 'హజారా' జిల్లా డివిజన్‌లో ఉంది. సినిమాల్లో ఎదిగి పెద్దయ్యాక 'మనోజ్' ఎంతో ఆర్తిగా జన్మస్థలిని దర్శించి వచ్చాడు కూడా!

చాలా మంది యువకులకున్నట్టే ఆయనకూ ఉండేది సినిమా పిచ్చి. స్వయంగా స్ఫురద్రూపి, అందగాడు కావడం వల్ల ఏనాటికైనా సినిమా వెండి తెరను ఏలకపోతానా? అనే ఆశ ఎప్పుడూ మనస్సులో మిణుగురు పురుగుల్లా వెలిగేది. దిలీప్‌కుమార్ అంటే పడి చచ్చేవాడు. ఆ రోజుల్లో ఎందరో 'ఏకలవ్య శిష్యులుండేవారు దిలీప్ సాబ్‌కు. మనోజ్‌లోనూ ఆయన 'సబ్‌ద్యూక్ నటన, కొన్ని మేనరిజమ్స్' తెలియకుండానే చోటు చేసుకున్నాయి. అయితే ఈ మధ్య షారుఖ్ ఖాన్ గారి 'ఓం శాంతి ఓం'లో ఆ సదరు మేనరిజమ్స్ కాస్త భూతద్దంలో ఫోకస్ అయ్యేసరికి 'కూల్ కూల్ భారత్' కూడా 'గరమ్ గరమ్'గా అదరగొట్టేశాడు.

'ఓం శాంతి ఓం'కు 'శాంతి' లేకుండా పోతుందని భావించిన 'షారూఖ్ ఖాన్' -'ఫర్హాఖాన్'లు హడావుడిగా క్షమాపణలు కూడా చెప్పేశారు. వాళ్ళ 'అతివాద ధోరణి' - భరత్ గారి అహం, చాదస్తం, కోపం చిరాకూ తగ్గి, ఆ గొడవకు తెరపడింది. అది మనలాంటి రసకులకు

గొప్ప ఊరట!

జులై 24, 1937లో జన్మించిన 'హరికిషన్ గోస్వామి'కి 'మనోజ్ కుమార్' అని పెట్టుకోవాలన్న కోరిక కలగడానికి పూర్వపర కారణాలు చాలా మంది రసికులకు తెలియక పోవచ్చు. యువకు లందరికీ ఆ రోజుల్లోని బాలివుడ్ సూపర్‌స్టార్ 'దిలిప్ కుమార్' ఎంతో ఆరాధ్యనీయుడు. 'షబ్నమ్' (1949) సినిమాలో దిలిప్ కుమార్ పాత్ర పేరు 'మనోజ్ కుమార్'. మన హరికిషన్ గోస్వామి గారు కూడా ముచ్చటపడి ఆ పాత్ర పేరునే తన భావి సినిమా జీవితం కోసం బావుంటుందని భావించి - తానే స్వయంగా నామకరణం చేసుకున్నాడు.



ప్రారంభ రోజుల్లో అందరిలాగే ఆయనకూ చిన్నా చితకా పాత్రలే లభించాయి. 'పంచాయత్'-'ఫ్యాషన్'లోని మనోజ్ కుమార్‌ను సినిమా పెద్దోళ్ళుకానీ, మనలాంటి ప్రేక్షకులు కానీ పట్టించుకోలేదు. ఆ తర్వాత 'సయిదాఖాన్'తో 1960లో 'హనీమూన్' వచ్చింది. ఎంతమందికి రుచించిందో ఇప్పుడు లెక్కలు లేవు కాని, 'పియా మిలనకి ఆస్' -'రేష్మీ రుమాల్' తర్వాత విజయభట్ తీసిన (1962) 'హరియాలీ ఔర్ రాస్తా'లో మనోజ్‌కుమార్ మాలాసిన్హాలు కలిసి అలజడి సృష్టించారు. దాని సంగీతం నేటికి తాజా సొంపుదనాన్నే వెదజల్లుతుంది. ఓపిగ్గా జ్ఞాపకం చేసుకోండి ఆ రోజుల్లోని గీతాలను- 'ఏ హరియాలి ఔర్ ఏ రాస్తా' - 'ఇఫైదాయి ఇష్క్ మే హమ్ సారీ రాత్ జాగే'... అదీ శంకర్ జైకిషన్‌ల సంగీత తడాఖా అన్నమాట! 1964లో అలనాటి హల్ చల్ 'సాధనా'తో రాజ్‌ఖోస్లా గారి ఎవర్‌గ్రీన్ మిస్టరీ 'వో కౌన్‌థీ' కూడా అందరినీ ఉలిక్కి పడిలేచేలా చేసిన సస్పెన్స్ థ్రిల్లర్. మదన్ మోహన్ సంగీతం జాదూ నేటికి 'మెలాంకలీ థాట్స్'గా చెదిరిపోకుండా ఉంది. 'నైనా బర్‌పే రిమ్‌ఝిమ్ రిమ్ ఝిమ్' నేటికి హాంటింగ్ మెలోడీ!

'వో కౌన్ థీ' విజయ పతాకం రెపరెపల జోరుతో విజయ్‌భట్ 'మాలాసిన్హా -మనోజ్ కుమార్'తో (1965) మరో హిట్ సినిమాను అందించాడు. అది 'హిమాలయ్‌కి గోద్ మే' ముకేష్ అనునాసికంగా పాడిన గీతం 'చాంద్ సి మెహెబూబా మెరీ హో కబ్ ఇసా మైనే సోంచా థా?' నేటికీ సూపర్ డూపర్ గీతం. "చంద్రుడి లాంటి ముద్దు మోము అందాల రాసి నా ప్రేయసి కావాలి. అని నేనెప్పుడు అనుకున్నాననీ? సరేలే... నవ్వు సరిగ్గా నా ఆలోచనల దేవకన్యవే అనుకో...! అది వేరే ముచ్చట" అనే భావం యువకుల్లో కాసింత 'ఆశ' రేపింది.

ప్రతి 'పాగల్ దీవానా ప్రియుడు' ముక్కును అదిమిపట్టి మరీ ముకేష్‌లా పాడి తన 'ఇంప్రెషన్' ఎంత ఎఫెక్టివ్‌గా ఉంటుందో అని తీవ్రంగా గమనించే ప్రయత్నం చేశారా రోజుల్లో. చాలా మంది చీవాట్లు తిన్నా ఆ పాటను మాత్రం మరచిపోలేక పోయారు లెండి.

అంతో ఇంతో రోమాంటిక్ టచ్‌తో 'గుమ్‌నామ్'లో 'నందా'తో రోమాన్స్ సాగిస్తూ 'జానే చమన్ షోలా బదన్' అంటూ మత్తుగా పాడుకున్నా ఆ సినిమా 'గ్రేట్ సస్పెన్స్ థ్రిల్లర్' గానే మనకు జ్ఞాపకం ఉండి పోయింది.

ఆ తర్వాత మనోజ్ కుమార్ దేశభక్తి సినిమాల పరంపర సాగింది. 1965లో 'షహీద్'తో అది మొదలైంది. భగత్‌సింగ్ పాత్రలో ఆయన అందరినీ మెప్పించాడు. మన కృష్ణ 'అల్లూరి సీతారామరాజు' తో వెలిగిపోయినట్టు అన్నమాట! అప్పుడే పాకిస్తాన్ వాళ్ళు మనతో 'యుద్ధం' పెట్టుకొని కళ్ళు లొట్టబోయినట్లుగా చావు దెబ్బ తిని ఉన్నారు. అప్పటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు పిలుపునిచ్చారు 'జై జవాన్ - జై కిసాన్' అని, మన మనోజ్‌లోని 'భరత్' మేల్కొన్నాడు. 'ఉపకార్' సినిమాతో పాటు, మహేంద్ర కుమార్ (కళ్యాణ్ జీ ఆనంద్ జీ సంగీతం)పాడిన 'మేరే దేశ్‌కి ధర్తీ సోనా.... హీరే మోతీ' ఒక మహ ప్రభంజనమై 'నభూతో నభవిష్యత్' లాంటి కీర్తిని మూటకట్టుకున్నది. కుర్తా పైజామా, హాఫ్‌వేస్ట్‌కోటూ గొప్ప ఫ్యాషనై పోయింది. మనోజ్ ఫిలింఫేర్ అవార్డ్ సొంతం చేసుకున్నాడు 'బెస్ట్ డైరెక్టర్' గా!

అప్పట్నించి నేటి దకా భారతీయ హిందీ చలన చిత్ర సీమల్లో మనోజ్‌కుమార్ 'దేశభక్తి' సినిమాలకు ఆది గురువై రాణించాడు. 'పూరబ్ ఔర్ పశ్చిమ' (70) 'బెయిమాన్' (72లో అతడికి బెస్ట్ యాక్టర్‌గా ఫిలింఫేర్ అవార్డు తెచ్చి పెట్టింది) ఆ తర్వాత 'షోర్'లో, 'ఎక్ ప్యార్‌కా నగ్మా హై'లో నందా/ జయాభాదురీలతో మనోజ్ చక్కటి కసరత్తు చేశాడు. అన్నీ హిట్లే!

1974 నాటి 'రోటీ కపడా ఔర్ మకాన్' నేటికీ భారతీయ జీవిత ప్రమాణాలనూ సగటు మనిషి సాధక బాధకాలనూ తెరమీద అందంగా చిత్రించిన సూపర్‌హిట్ 1975 'సన్యాసి' రిలీజియస్ కామెడీ-1976 'దస్ నంబరీ' లో హేమాతోనూ' 'క్రాంతి'లో దిలిప్, శత్రఘ్నుసిన్హా లాంటి దిగ్గజాలతో 'చరిత్ర' సృష్టించిన మన దేశభక్తి హీరో తర్వాతి రోజుల్లో కాస్తంత చతికల బడి వెనక్కి తగ్గాడు.

క్లర్క్ (1989)- మైదాన్ - ఏ- జంగ్ (1995) - జైహింద్ -(1999) ఆయనకు ఎలాంటి గుర్తింపునివ్వని చిత్రాలు. ఆ తర్వాత ఆయన బిజెపీలో రాజకీయ పాఠాలు నేర్చు కున్నారు. మనం ఫిల్మీ దీవానా గాళ్ళం. సినీ రాజ కీయాలతోనే సతమతమై పోతున్నవాళ్ళం.... మనకు దేశరాజకీయాలెందుకులెండి! ఆరోగ్యం దెబ్బతింటుంది కూడా!

ఈ మధ్య షారుఖ్ 'ఓం శాంతి'తో ఆయనకు కాస్త 'శాంతి' లేకుండా చేసినా మనది శాంతి కాముకుల దేశం! అందుకే మనం ఇన్నేళ్ళైనా 'మేరే దేశ్‌కి ధర్తీ' అంటూ 'మనోజ్ కుమార్'ను జ్ఞాపకం చేసుకుంటాం! మనం భుజాల మీద నాగళ్ళు మోయలేకపోయినా, కుర్తా పైజమాలు లేకుండా- 'సినిమా' ముచ్చట్లోయ్..... అంటూ వీర విహారం చేస్తూ... ఉంటాం! అది మటుకు దేశభక్తి కాదా ఏమి?

❋

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622







ఆస్తిలో వాటా పొందడం ఎలా?

మా తాతగారికి ఐదుగురు కుమారులు. వీరిలో మూడవ కుమారుణ్ణి దత్తత ఇచ్చారు. మిగతా నలుగురికి రావలసిన ఆస్తిలో సరసమైనవాటిని రెండవ, నాల్గవ కుమారులు స్వాధీనం చేసుకున్నారు. ఇకపోతే పెద్ద కొడుకు, చిన్న కొడకుకు ఆస్తిని సరిసమానంగా పంచలేదు. తల్లిదండ్రులు చనిపోయారు. అందరి కంటే చిన్న కొడుకు అమాయకుడు. ఆస్తిని తెచ్చుకోవడం కోసం కోర్టు చుట్టూ తిరిగి ఖర్చు పెట్టే స్తోమత లేదు. తాతగారికి 40 స్థలాలు, 20 లక్షల రూపాయల బ్యాంక్ బ్యాలన్స్, 200 తులాల బంగారం ఉంది. మా సమస్యను తీర్చమని ఊరి పెద్ద మనుషులను పెట్టి అడిగి చూశారు. కాని లాభం లేదు. ఆస్తిలో చిల్లి గవ్వ ఇవ్వమంటూ తేల్చి చెప్పటం జరిగింది. మాకు రావలసిన ఆస్తి సులువైన పద్ధతిలో వచ్చే అవకాశం ఉన్నదా. ఇటువంటి కేసులు ఎన్నో మీరు పరిష్కరించి ఉంటారు. మా సమస్యకు పరిష్కారం మీరే తేల్చి చెప్పగలరు.

అందవరపు సుమన్, శ్రీకాకుళం.

మీరు చెప్పిన ప్రకారం మీ తాతగారి ఐదుగురు కుమారుల్లో ఒకరు దత్తత వెళ్లడం జరిగింది. కావున ఆ ఆస్తి నాలుగు సమీప భాగాలు చేయాల్సి ఉంటుంది. తత్ భిన్నంగా సమాన వాటాలు లేని వారు పెద్ద మనుషులు, బంధువుల సమక్షంలో అడగాలి. వారు వినకపోతే కోర్టునాశ్రయించక తప్పదు. ఆస్తి వివరాలు వగైరాకు సంబంధించి సరైన పత్రాలు వుంటే మరీ మంచిది. బ్యాంకు అకౌంట్ కూడా చూపిస్తున్నారు కావున నలుగురికీ సమాన వాటాలకు అర్హత ఉంటుంది. చనిపోయే ముందు మీ తాతగారు ఎటువంటి వీలునామా లేనట్లయితేనే ఇది వర్తిస్తుంది. వీలునామా ఉంటే దానికనుగుణంగానే పంచుకోవలసి ఉంటుంది. కోర్టులో ప్లీడర్‌ని పెట్టుకునే స్థోమత లేకుంటే సదరు కోర్టులో జడ్జిగారిని సంప్రదిస్తే లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉంటుంది. మీ సమస్యపై ఖర్చు లేకుండా న్యాయం పొందగలుగుతారు. ❊

నన్ను...నా పిల్లల్ని పట్టించుకోడే!

నాకు వివాహమై ఎనిమిది సంవత్సరాలైంది. పేరేచెర్ల గ్రామానికి చెందిన రాఘవయ్య అనే వ్యక్తిని వివాహం చేసుకున్నాను. అతనికి నేను రెండో భార్యను. మొదటి భార్య కిరోసిన్ పోసుకొని చనిపోయింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నా వయస్సు 22 సంవత్సరాలు. నా భర్త వయస్సు 45 సంవత్సరాలు. నా వివాహం అయినప్పటి నుండి ఆ ఇద్దరి పిల్లల్ని నేనే పెంచాను. నేను ఆ పిల్లలు కలిసి కూలి పని చేసుకొని ఇల్లు గడుపుకుంటూ ఉండేవాళ్లం. పని చేసి వచ్చిన మమ్మల్ని నా భర్త అనుమానిస్తూ తన కూతుళ్లని, నన్ను కొడుతూ ఎన్నో హింసలు పెడుతుండేవాడు. మాకు పేరేచర్లలో ఒక ఇల్లు ఉంది. దాన్ని అమ్మి ఆ డబ్బుతో విజయవాడలో మొదటి భార్య బంధువుల ఇంటి దగ్గర ఉంటున్నాడు. నాకు ఇద్దరు పిల్లలు వున్నారు. వారికి నా భర్త ఆస్తి మీద హక్కు లేదంటున్నాడు. నా భర్త నా దగ్గరికి రావటం లేదు. లాయర్ ద్వారా నోటీసు పంపించాడు. అదే లాయర్ చేత నన్ను వేరే పెళ్లి చేసుకోమని చెప్పిస్తున్నాడు. నేను ఏం చేయాలి? నా భర్త నేను నా పిల్లలు మళ్లీ జీవితంలో కలిసివుండలేమా? మొదటి భార్య ఇద్దరి పిల్లలకు వివాహం జరిగింది. ఆ పిల్లల్ని చూస్తున్నాడు. నన్ను కాని... నా పిల్లల్ని కాని పట్టించుకోవటం లేదు. ఏం చేయాలి?

రక్షణకుమారి, గుంటూరు.

మీ భర్త ఆస్తిమీద మీకు, మీ పిల్లలకు సర్వ హక్కులుంటాయి. ఆయన మీ వద్దకు రాని పక్షంలో అతడిని కోర్టు ద్వారా రప్పించడానికి కేసు దఖలు చేయవచ్చు. మీరు, మీ పిల్లలు కలసి ముగ్గురు కూడా అతనిపై భరణం కోసం కూడా కేసు వేసుకోవచ్చు. దాంతో నెల నెలా, మీకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందనే భయంతోనైనా రాజీకి వచ్చి మీ వద్దనే ఉండే అవకాశం ఉంది. మీరు మహిళా సంక్షేమ అధికారిని సంప్రదించండి. వారు మీ భర్తని పంపించి పరిష్కారం చూపించగలరు. ❊

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు న్యాయ సంబంధమైన ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. న్యాయవాది శ్రీ జి.ఎల్.నరసింహా రావు తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా:
ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం,
స్ట్రీట్ నెంబర్: 1,
అశోక్ నగర్,
హైదరాబాద్ - 500 020.



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది, 9848994240

దోసావకాయ

కావలసిన పదార్థాలు

దోసకాయలు- 1/2 కిలో
ఆవపిండి-1/2 కిలో
నూనె-1/4 కిలో
పచ్చికారం- 1/2 డబ్బా
ఉప్పు- 1/2 డబ్బా కంటే కొంచెం ఎక్కువ
పసుపు- టీ స్పూను

తయారు చేసే విధానం

దోసకాయలు కడిగి శుభ్రంగా తడి లేకుండా తుడిచి సమంగా ముక్కలు కోసుకోవాలి. ఈ ముక్కలలో కారం, ఆవపిండి, ఉప్పు, పసుపు వేసి కలిపి నూనె కూడా వేసి కలుపుకోవాలి. ఇది గంట తరువాతే వాడుకోవచ్చు.



సగ్గుబియ్యం కిచిడి

కావలసిన పదార్థాలు

సగ్గు బియ్యం- 1 కిలో, పచ్చిమిర్చి-4,ఉప్పు- తగినంత, బంగాళదుంపలు-1/2 కిలో, నిమ్మకాయలు-2, కొత్తిమీర, కరివేపాకు- కొంచెం, వేరుశనగ పప్పు-1/2 కిలో, నూనె- 2 స్పూన్లు, పసుపు - తగినంత, ఎండు మిర్చి- 4, ఆవాలు-2 స్పూన్లు

తయారు చేసే విధానం

సగ్గు బియ్యం శుభ్రంగా కడిగి నీళ్ళు లేకుండా వంచుకొని 3 గంటలు నాన నివ్వాలి. బంగాళ దుంప ఉడికించి పొట్టు తీసి పెట్టుకోవాలి. వేరుశనగ పప్పు వేయించి పొట్టు తీసి నూక నూకగా దంచి పెట్టుకోవాలి. కొత్తిమీర, కర్వేపాకు, పచ్చిమిర్చి తరిగి పెట్టుకోవాలి. స్టౌ మీద బాండీ పెట్టి నూనె పోసి పోపు సామాను వేసి పచ్చిమిర్చి కూడా వేసి పసుపు వేసి దించాలి. బంగాళ దుంపలను పొడి పొడిగా చేసుకొని నిమ్మరసం, వేరుశనగ పొడిని కూడా నానిన సగ్గు బియ్యంలో వేసి బాగా కలిపి కొత్తిమీర, కరివేపాకు వేసి తాలింపు వేసి దించాలి.

క్యారెట్ ఖీర్

కావలసిన పదార్థాలు

క్యారెట్- 1/2 కిలో, పంచదార-సరిపడా (తీపి మీ యిష్టం), వెనీలా యెసెన్సు-1 టేబుల్ స్పూను
యాలకులు-10

తయారు చేసే విధానం

ముందుగా క్యారెట్ శుభ్రంగా కడిగి కుక్కరులో పెట్టి ఉడికించాలి. తరువాత ఈ దుంపల పై పొట్టు తీసివేయాలి. దుంప మధ్యలో ఉన్న మెత్తటి పదార్థం కూడా తీసి వేసి ఈ క్యారెట్ దుంపలను యాలకుగింజలను కలిపి గుజ్జులాగా మిక్సీ వేసుకోవాలి. పందచార, యెసెన్సు కూడా వేసి మెత్తగా ఒక ప్లాస్టిక్ డబ్బాలో పెట్టి ఫ్రీజరులో పెట్టుకోవాలి. వాడుకునేటప్పుడు సగం గ్లాసు నీళ్ళు, సగం గ్లాసు పాలు కలిపి 1 1/2 టీ స్పూను గుజ్జును కూడా వేసి రెండు గ్లాసుల్లోకి నురగ వచ్చేలా కలపాలి. ఒక ఐస్ క్యూబ్ వేసుకొని చల్లగా తాగితే బాగుంటుంది.

క్యాబేజీ టొమేటో కూర

కావలసిన పదార్థాలు

క్యాబేజీ - 1/2 కిలో, ఉల్లిపాయలు- పెద్దవి -2, అల్లం- 1 అంగుళం, టొమేటో- 1/2 కిలో, పచ్చిమిర్చి-6 (కారం సరిపడా), ఉప్పు -తగినంత, నూనె- చిన్న గిన్నెడు, పోపు సామాను- కరివేపాకు

తయారు చేసే విధానం

క్యాబేజీ సన్నగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. అలాగే ఉల్లిపాయలు, టొమేటో, అల్లం, మిర్చి సన్నగా ముక్కలుగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. బాండీలో పోపు వేసి ఉల్లి ముక్కలు వేయాలి. అవి కొంచెం వేగిన తరువాత క్యాబేజీ పొట్టు వేసుకోవాలి. తరువాత అల్లం, మిర్చి, టొమేటో ముక్కలు కూడా వేసి ఉప్పు వేసుకొని ఉడికించుకోవాలి. ఇష్టమయిన వారు కొత్తిమీర కూడా వేసుకోవచ్చు. ఇది పూరీ, చపాతీల్లో తినటానికి కూడా బాగుంటుంది.



'మధుర' కథల మృదు స్పర్శలు

తెలుగు పత్రికా పాఠక ప్రపంచాన్ని సుదీర్ఘకాలం పాటు అలరించిన అవిరామ కథకుడు మధురాంతకం రాజారాం. అరవై, డెబ్బయి దశకాలలో ఆయన కథ లేని పత్రిక వుండేదే కాదు. అలా నలభై ఏళ్ల పాటు ఆయన 300 పై చిలుకు అపురూప కథా శిల్పాలను సృష్టించారు. రెండు నవలలూ రాశారు. ఇందులో అనేకం కథా సంపుటాలుగా ఇది వరకే వెలువడ్డాయి కూడా. మధురాంతకం మధ్య తరగతి జీవితాలను అమోఘంగా మానవీయ స్పర్శతో చిత్రించగల కళా స్రష్టగా పేరొందారు. జీవితంలోని ద్వంద్వత్వాన్ని, కఠోరతనూ, ఆ పక్కనే మంచిగంధంలా పరిమళించే మానవతనూ చిత్రించగల నైపుణ్యం ఆయన స్వంతం. 1930లో జన్మించి 1999లో కన్నుమూసిన మధురాంతకం రచనల సమగ్ర సంపుటాలను విశాలాంధ్ర వారు ప్రచురిస్తున్నారు. ఇది నాల్గవ సంపుటం. వీటన్నిటిలోనూ ఆయన కథన శిల్పం, జీవితంతో ప్రగాఢ పరిచయమూ మనసు మూలల్లో హత్తుకుపోతాయి.

ఈ సంపుటంలోని 42 కథలు స్థాలీ పులాకంగా చూసినా రచయిత పరిశీలన, లోతు విస్తృతీ అర్థమవుతాయి. 'హాలికులు కుశలమా' అన్న మొదటి కథ సంతానం నిరాదరణను తట్టుకుని సేద్యం చేసి నిలదొక్కుకున్నా తన పుస్తకాలను ఎవరికి వారసత్వంగా ఇవ్వాలో అర్థం కాని ఒక ఉపాధ్యాయుని వేదన. అనుకోకుండా తారసపడిన తన ప్రియతమ శిష్యుడికే వాటిని అప్పగించి బరువు దింపేసుకుంటాడాయన. ఇంట్లో భార్యాభర్తల మనస్తాపాలు కార్యాలయంలో ప్రభావం చూపడంతో మొదలయ్యే 'బెరామీటరు' అన్న రెండవ కథలో ఆత్మీయత అనురాగాలే ఆనందానికి కొలబద్దలని చెబుతాడు. 'చలిచెలిమ' అన్న కథ మత మార్పిడితో పైకి ఎగబాకిన ఒక మతాధిపతి తన స్వగ్రామం గురించిన స్మృతులను పంచుకుంటాడు. అయితే ఆ వూరు ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని కథకుడు తనలో తనే అనుకుంటాడు. ఈ కథలో మధురాంతకం తాత్త్వికత కూడా మనకు లీలగా గోచరమవుతుంది. నిజానికి పరంపరాగతమైన భారతీయ సంప్రదాయ వాసనలు ఆయన కథలన్నిటా తగులుతూనే వుంటాయి. దైవ దర్శనానికి వెళ్లడంలోని అవరోధాలూ అనుభూతులను యాత్రానందం అనే కథలో మరింత సూటిగా ప్రస్తావిస్తారు. కఠోర సత్యం అన్న కథలోనూ ఇలాగే అతీత శక్తి దయ వల్లనే అందరూ బతికి బట్టకడుతున్నారన్న సందేశం వుంటుంది.

స్వతహాగా సంస్కృతీ సాహిత్యాలతో సన్నిహిత సంబంధం గల వ్యక్తిగా ఆయన ఆ రంగాలకు సంబంధించిన అనేక ఇతివృత్తాలను హృద్యంగా రాశారు. ప్రసిద్ధులనిపించుకున్న వారి జీవితాల్లోని చీకటి కోణాలను వెలికి తీసి చూపించారు. అది కూడా అధిక్షేపణగా గాక సహజ సున్నిత శైలిలో. 'జగమేలే పరమాత్మా,ఎవరితో మొరలిడుదూ' అనే కథలో శంకరాభరణం శంకర శాస్త్రి వంటి సంగీత విద్వాంసుడు తనకు కోరుకున్న మొత్తం ముట్టజెప్పలేదని నిర్వాహకులను చీల్చిచెండాడ్డం చూస్తాం. అయితే అంతకు ముందు కూడా అలాగే జరిగిన కారణంగా ఎక్కడో సన్మాన పత్రంలోనే ఈ నీచ ప్రవృత్తిని నిరసించే వాక్యాలు పొందుపర్చారన్నది ఆయనకు తెలియదు! వాటన్నిటిని పరిశీలించిన ఒక విలేకరి ద్వారా తెలుసుకుని దిమ్మర పోతాడు. 'రేపటి ప్రపంచం' అన్న మరోకథ(పేరులో వ్యంగ్యం వుందా?)లో ప్రసిద్ధ రచయిత వ్యసనాలకు బానిసవడంతో పాటు కుమారుడిని కూడా వీధుల పాలు చేసినవైనాన్ని చెబుతారు. ఇంకా పలు కథల్లో సాంస్కృతిక వాతావరణం, సభలు సమావేశాల తీరుతెన్నుల చిత్రణ, నిరసనా వుంటాయి. ఇందుకు భిన్నంగా ఎక్కడో దొరికిన అనాద బాలికను ప్రాణ ప్రదంగాపెంచుతున్న మరో రచయిత కథ 'సర్వమంగళ'.

స్నేహితుల గురించి కూడా చాలా కథలున్నాయి. 'కఠోరసత్యం' అన్న కథలో పిల్లా పాపలు ఎక్కువగా వున్న స్నేహితుడిని తప్పించుకు తిరుగుదామనుకున్న కథకుడు అతని ఆత్మీయ భావన అర్థమయ్యాక సిగ్గు పడతాడు.మరో కథలో కాలేజీ రోజుల నాటి మిత్రుడిని కలిసి అతని జీవిత దృక్పథంలో వచ్చిన మార్పు చూసి ఆశ్చర్య పోతాడు. 'ముందుమాట'లో మధురాంతకం తనను రచయితను చేసిన పరిస్థితులను వివరించడంతో పాటు తనపై అప్పట్లో ప్రభావం చూపిన ఆప్తులను గురించి కూడా ఆర్ద్రంగా గుర్తు చేసుకున్నారు. ఇవన్నీ చదవవలసిన కథలే.

మధురాంతకం రాజారాం
కథలు
నాల్గవ సంపుటం
వెల: 150/-, పేజీలు:376
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
బ్యాంక్ స్ట్రీట్, విజ్ఞాన్ భవన్, హైదరాబాద్.

- పీపీ



అద్దం

(కవితా సంపుటి)

డా॥ దమ్ము శ్రీనివాస బాబు
వెల:75/-, పేజీలు:96
ప్రతులకు:
డా॥ దమ్ము శ్రీనివాసబాబు
1-9-52/సి/2, రాంనగర్
హైదరాబాద్-500 048.



తెలుగు మనసు

వ్యాస సంకలనం
చేగొండి రామజోగయ్య
పేజీలు:64
ప్రతులకు:
చేగొండి లత, బి- 1 బ్లాక్-ఫ్లాట్
నెం.2, శాంతి శిఖర అపార్టుమెంట్స్,
సోమాజిగూడ-హైదరాబాద్.





మనసు దోచే దారాల పూదోట

- ఆదిమూలం శేఖర్

ఈ పూల వనం చాలా ఆహ్లాదంగా, అందంగా ఉంది కదూ. వెంటనే చూడాలనిపిస్తోంది కదూ...ఈ వనాన్నే కాదు అందులోని పూల మొక్కల్లాంటి మొక్కలను చూడాలన్నా మీరు ఊటీ వెళ్లాల్సిందే. మా ఊరి గార్డెన్‌లోనే ఇలాంటి మొక్కలు చాలా వున్నాయే.....ఇక ఊటీదాకా పోవడం దేనికి? అనుకుంటున్నారు గదూ... కాని మీ ఊరి గార్డెన్‌లో కచ్చితంగా ఇలాంటి మొక్కలు వుండనే వుండవు. మీ ఊరి గార్డెన్‌లోనేగాదు ఏ ఊరి గార్డెన్‌లోనూ ఇలాంటి మొక్కలు వుండవు. ఎందుకంటే....ఇవి సహజసిద్ధమైన మొక్కలు కావు. అలా కనిపించేలా కృత్రిమంగా తయారు చేసిన మొక్కలు. సహజమైన మొక్కలను తలపించేలా ప్లాస్టిక్‌తో, యంత్రాలతో తయారు చేసిన పూలను మీరు చూసుంటారు. కానీ ఇవి యంత్రాలతోనో, ప్లాస్టిక్‌తోనో చేసినవి కావు. నూలు దారాన్ని ఉపయోగించి మనుషులు చేతితో చేసిన మొక్కలు.

ఊటీలో బోట్‌క్లబ్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనలో (కృత్రిమ ఉద్యానవనం) ఈ మొక్కలు దర్శనమిస్తున్నాయి. మనం బట్టలపైన వేసే ఎంబ్రాయిడరీ టెక్నాలజీని ఉపయోగించి 400 రకాల మొక్కలను తయారు చేసి ఒక ఉద్యానవనంలా అమర్చారు. మన దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా వున్న ఎంబ్రాయిడరీ దారాలు తయారు చేసే కంపెనీల నుంచి తెప్పించిన దారాలను ఉపయోగించారు. 60 కోట్ల మీటర్ల దారాన్ని మొక్కల తయారీకి వినియోగించారు. ప్రత్యేకమైన ఎంబ్రాయిడరీ టెక్నాలజీలో శిక్షణ పొందిన 50 మంది మహిళలు 12 సంవత్సరాలపాటు శ్రమించి ఈ పూదోటను తయారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నేలపైన కనిపించే గడ్డి సహా మొక్కలోని ఆకులు, పూలు, కొమ్మలు, రెమ్మలు, కాండాలు అన్నీ దారాలతోనే తయారయ్యాయి. ఆకులు, పూలు తయారు చేయడానికి ప్రత్యేకమైన ఫాబ్రిక్ (గుడ్డ)ను వాటి ఆకారంలో కత్తిరించుకుని, దానిపైన నూలుతో ఎంబ్రాయిడరీ వేశారు. సహజసిద్ధమైన పుష్పాల్లో కనిపించే కోటి వర్ణాలూ ఈ కృత్రిమ పుష్పాల్లోనూ కనిపిస్తాయి. ఇందుకోసం వారు ఎలాంటి పెయింటింగ్‌నూ ఉపయోగించలేదు. ఎంబ్రాయిడరీకి ఉపయోగించిన దారాల్లోనే ఎలాంటి రంగులు వుండాలో ఎంపిక చేసుకున్నారు. కొమ్మలు, రెమ్మలకు రాగి వైరును ఉపయోగించి దానిపైన నూలుదారంతో ఎంబ్రాయిడరీ వేశారు. వీటిని ఎంత జాగ్రత్తగా పరిశీలించినా అవి కృత్రిమమైనవని తెలియదు. ప్రదర్శనలో వున్న మార్గదర్శకులు అవి ప్రకృతి సిద్ధమైన మొక్కలు కాదని, నూలుదారంతో తయారు చేసిన కృత్రిమమైన మొక్కలని చెప్పినా వారి మాటలను మనం నమ్మలేం. చేత్తో తాకి చూస్తే తప్ప. అందుకే ప్రదర్శన చివర్లో చేత్తో తాకి చూడటానికి వీలుగా ఒక మొక్కను వుంచారు. అక్కడే ఇలాంటి మొక్కలను అమ్మకానికి కూడా పెట్టారు. ఒక అడుగు మొక్క 250 రూపాయల దాకా ధర పలుకుంతోంది. గాజు పెట్టెల్లో భద్రపరిచి వాటిని విక్రయిస్తున్నారు.

- ఫొటోలు : నరహరి

బావిలో కప్ప

విలయం ... శ్రీకాకుళం

చూటీ

అదో చిన్ని కప్ప. ఒక పెద్ద బావి దాని నివాసం. దాహం వేస్తే చల్లటి నీళ్ళు తాగుతుంది. ఆకలేస్తే చుట్టూ వున్న కీటకాలను తింటుంది. విసుగేస్తే రాతి మీద పడుకుని ఆకాశం వైపు చూస్తూ వుంటుంది. అలా చూడటమంటే దానికి చాలా ఇష్టం. ఆకాశంలో మేఘాలు మెల్లగా కదిలివెళ్తూ వుంటాయి. రాత్రుళ్ళ నక్షత్రాలు కనిపిస్తాయి. అప్పుడప్పుడు చంద్రుడు కూడా కనిపిస్తాడు. ఇంకా పక్షులు గుంపులు గుంపులుగా... అప్పుడప్పుడు ఒక్కొక్కటే వెళ్తూ వుంటాయి. అలా వాటిని చూస్తే....నిద్ర వస్తే అక్కడే పడుకుని కునుకుతీస్తుంది.

అలా తను పుట్టినప్పటి నుంచి అక్కడే వుంటోంది. అయినా దానికి ఎటువంటి విసుగు వుండదు. సంతోషంగా రోజులు గడిపేస్తుంది. ఎప్పుడైనా ఏదైనా పక్షి పొరపాటున బావి మీద వాలితే ఎంతో స్నేహంగా...సంతోషంగా ... దాన్ని పలకరిస్తుంది. తన ఇంట్లోకి ఆహ్వానిస్తుంది.

“ఎంచక్కా నా దగ్గరకు రావచ్చుకదా. నాతో ఆడుకోవచ్చు. చల్లటి నీళ్ళు తాగొచ్చు. ఆకలేస్తే ఇక్కడ వుండే పురుగులు తినొచ్చు. రాత్రుళ్ళు ఆకాశంలో మిణుకు మిణుకుమని మెరిసే నక్షత్రాలను చూడొచ్చు. చాలా బావుంటుంది. రావచ్చుకదా” అని అడుగుతుంది. కానీ ఒక్క పక్షి కూడా దాని దగ్గరకు రావడానికి ఇష్టపడేదే కాదు. అదే దానికి చాలా బాధగా వుండేది.

❖ ❖ ❖

ఓరోజు ఒక పిచ్చుక వచ్చి బావి గట్టుమీద వాలింది. దానిని చూసి చిన్నారి కప్ప ఎగిరి గంతేసింది. దానిని లోపలికి తన దగ్గరకు రమ్మని ఆహ్వానించింది. కానీ అది రాలేదు. ఇలా వారం రోజులు గడిచాయి. ప్రతి సారీ కప్ప దానిని పిలవడం...అది రానని చెప్పడం. ఇదంతా పిచ్చుకకు చికాకేసింది. ఓరోజు ఏమనుకుందో ఏమో...కప్పనే బావి బయటకు రమ్మని అడిగింది. కానీ కప్ప రానంది. తన అందమైన ప్రపంచంలోంచి బయటకు రానే రానని చెప్పేసింది. అయినా పిచ్చుక ఊరుకుంటే కదా. తన వీపుమీద ఎక్కించుకొని కప్పను బావిలోంచి బయటకు తీసుకెళ్లింది.

బావి బయటకు రాగానే కప్పకు బోలెడంత వెలుగు కనిపించింది. దాన్ని చూడలేక కళ్లు మూసేసుకుంది. చాలా సేపటి తర్వాత మెల్లగా కళ్లు తెరిచి చుట్టూ చూడగలిగింది. అంతే దాని ఆశ్చర్యానికి అంతే లేదు. తను నివసించే బావి కంటే ఈ ప్రపంచం బోలెడన్ని రెట్లు పెద్దగా కనిపించింది. ఎన్ని కొత్త ప్రాణులు కన్పించాయో లెక్కేలేదు. కానీ వాటి పేర్లేవీ దానికి తెలీదు. అలా ఆశ్చర్యంగా నోరు తెరుచుకుని చూస్తుండిపోయింది. చాలా సేపు మాటే రాలేదు. ఎప్పటికో ...

“నేస్తమా! ఏంటి ఇవి ఇంత ఎత్తుగా వున్నాయి? వీటిని ఏమంటారు?” అనడిగింది.

“ఓ...అవా. పర్వతాలు. ఇవేంటి? ఇంకా చాలా ఎత్తైన పర్వతాలు కూడా వున్నాయి. వాటినీ నీకు చూపిస్తాలే” అంది తమాషాగా రెక్కలాడిస్తూ.

ఓ పక్క కంటితో చూస్తున్నా... ఎందుకో అంత ఎత్తైన పర్వతాలు వుంటాయంటే కప్పకు నమ్మబుద్ధి కాలేదు.

అలా వెళ్తుండగా...

“ఏంటివి వెండిలా మెరిసి పోతున్నాయి నేలమీద. ఇన్ని నీళ్లు ఎక్కడికి వెళతాయి?’ అనడిగింది కప్ప.

‘అదా. దీన్ని నది అంటారు”

“మరైతే నీలం రంగులో వుండే అదేంటి?”

“అది సముద్రం”

“నది...సముద్రం...వాటిలో ఎంత నీరు వుంటుంది? ఇందులో నేను నివసించే బావిలో కంటే ఎంత ఎక్కువ నీళ్లు వుంటాయి? బహుశా వాటిలో బావిలోకంటే చాలా చాలా నీళ్లే వుండివుంటాయే” అంది కప్ప. అప్పుడు గానీ తను నివసించే బావి ఎంత చిన్నదో దానికి అర్థంకాసాగింది.

“సరే కిందకి వెళ్దాం. సరేనా” అంటూ పిచ్చుక కిందకి దిగి కప్పను నేల మీద విడిచి బై చెప్పేసి వెళ్లిపోయింది.

కప్ప సంతోషంగా ఎగురుకుంటూ ఎగురుకుంటూ అక్కడ అంతా తిరుగాడింది. గడ్డిమీద నడిచింది. అందమైన పూలెన్నిటినో చూచింది. వాటి రంగులు, వాటినుంచి వచ్చే సువాసనలు దానికి తెగ నచ్చేశాయి. వాటిని మదిలో గుర్తు తెచ్చుకుంటూ దగ్గరలో వున్న అడవిలోకి వెళ్లింది. అక్కడ ఎత్తైన వృక్షాలు బోలెడన్ని కనిపించాయి. వాటి కింద నేలమీద చాలా పండ్లు అగుపడ్డాయి. ఒక యాపిల్ పండు తీసుకుని కొరికింది. ఎంత తియ్యగా వుందో. అలా వెళ్తూ వుంటే పాటలు పాడుతున్న పక్షులు... ఒకచెట్టు మీద నుంచి మరో చెట్టు మీదకు గంతులు వేసుకుంటూ వెళ్లే ఉడుతలు...కొమ్మలను పట్టుకుని ఊయలలూగే కోతులు...చీమలను తినే జంతువులు...ఎన్నో కనిపించాయి.

తటాకంలో బోలెడన్ని కలువలు గాలికి డాన్స్ చేయసాగాయి. కమలాల ఆకులు నీటి మీద గొడుగుల్లా తేలుతూ వున్నాయి. అంతేకాదు ఆ నీళ్లల్లో రకరకాల చేపలు ఈదుతూ..ఆడుతూ కనిపించాయి.

బావి బయటి ప్రపంచం ఎంతో అందంగా పెద్దదిగా కనిపించింది కప్పకు. సంతోషం పట్టలేక పెద్దగా పాట పాడుకుంటూ తటాకంలోకి దూకింది కప్ప. తర్వాత పెద్ద కమలంమీదకు ఎగిరి కూర్చుంది. అంత అందమైన పువ్వును అంత దగ్గరగా చూడడం అదే మొదటిసారి. మొత్తం మీద చాలా సంతోషించింది కప్ప.

ఇంతలో అక్కడకు పిచ్చుక ఎగురుకుంటూ వచ్చి...‘ఏం నేస్తం! ఎలా వుంది కొత్త ప్రపంచం. పెద్దగా వుందా? అందంగా వుందా?” అనడిగింది.

“చాలా చాలా పెద్దగా...చాలా చాలా అందంగా వుంది మిత్రమా! ఇవన్నీ నాకు చూపించినందుకు నీకు ఎన్నిసార్లు ధన్యవాదాలు చెప్పుకున్నా...చాలదు. నేను ఇక ఇక్కడే వుంటాను. బావిలోకి వెళ్లను...” అంది కప్ప తన గుండ్రటి కళ్లు మరింత గుండ్రంగా తిప్పుతూ.

అది చూసి పిచ్చుక నవ్వింది.